

పాఠశాల విద్యార్థులకు
వెజ్ బిర్యానీ

- ప్రతి శనివారం అందించాలి
- డీఈఓకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు

3

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మహబూబ్‌నగర్

16

శనివారం 6 జనవరి 2018



ఉష్ణోగ్రత । గరిష్ఠం 31.2 । కనిష్ఠం 16.6

ఖాతాలు.. ఖల్లాస్

- ఉద్యోగులకు తెలియకుండానే జీపీఎఫ్ నిధులు మాయం
- అటెండర్ ఖాతా నుంచి భారీ మొత్తం స్వాహా
- రిటైర్‌మెంట్ నేపథ్యంలో దరఖాస్తు చేసుకుంటే వెలుగులోకి
- విషయం తెలిసి బోరున విలపించిన అటెండర్
- వ్యవహారం బయటకు రాకుండా ఉండేందుకు ప్రైవేట్ సెటిల్‌మెంట్
- పార్ట్ పేమెంట్‌కు దరఖాస్తు చేసుకున్న మరో ఉపాధ్యాయుడి ఖాతా నుంచి రూ.1.50 లక్షలు
- రిటైరై ఏడాదైనా ఖాతా సెటిల్ చేయలేదని మరో ఉపాధ్యాయుడి ఆవేదన
- సుమారు 16వేల ఖాతాలు గలిగిన జడ్పీ జీపీఎఫ్
- ఖాతాల నిర్వహణలో లోపభూయిష్ట విధానంపై ఉద్యోగుల్లో అసంతృప్తి

ఆంధ్రజ్యోతి నిఘా

ఎవరికీ అన్యాయం జరగనీయం

జీపీఎఫ్ ఖాతాల్లో నిధులు మాయమవుతున్నాయనే విషయం మా దృష్టికి రాలేదు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే ఆ విషయాన్ని మా దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తాం. ఖాతా దారుల ప్రతి రూపాయికి భద్రత ఉంటుంది. నేను సీఈవోగా వచ్చాక పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. ఖాతాల నిర్వహణ సక్రమంగానే ఉన్నది. మీరు చెబుతున్న అంశాలేవీ మా దృష్టికి రాలేదు. ఉద్యోగులెవరైనా జీపీఎఫ్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాం. ఎవరూ ఆందోళన చెందవద్దు.

● కొమురయ్య, సీఈఓ, జిల్లా పరిషత్



8,9

అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుంది జడ్పీలో జీపీఎఫ్ నిధుల దుర్వినియోగం వ్యవహారం... భవిష్యత్ అవసరాల కోసం ఉద్యోగులు తమ జీతాల్లోంచి దాచుకున్న మొత్తాన్ని వారికి తెలియకుండానే స్వాహా చేశారు.. రిటైర్మెంట్ అవుతున్నాం కదా తాము జమ చేసుకున్న సొమ్ములోంచి కొంతైనా తీసుకుందామని వెళ్లిన ఉద్యోగులకు చేదు అనుభవం ఎదురౌతోంది.. నిధులు ఎవరు తీసుకున్నారో తెలియక బోరున విలపిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.. విషయం సంబంధిత అధికారుల దగ్గరకు వెళితే సరిచూస్తామని సర్ది చెబుతున్నారు. తీవ్ర ఆందోళనకు గురైతే కొంత మొత్తాన్ని బాధితుల ఖాతాలో వేస్తున్నారు. ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న జీపీఎఫ్ నిధుల మాయం ఘటనలు వేలాదిగా ఉన్న ఖాతాదారుల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి... ఇంకా ఎంత మంది బాధితులు బయటికి వస్తారో చూడాలి..

● ఆంధ్రజ్యోతి ప్రతినిధి, మహబూబ్‌నగర్

రూ.150 కోట్లతో ప్రతిపాదనలు

- పీయూ వీసీ ప్రొఫెసర్ భుక్యా రాజారత్నం
- పాలమూరు యూనివర్సిటీ దశాబ్ది క్యాలెండర్ ఆవిష్కరించిన పీయూ వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు
- పరిశోధనలపై ప్రత్యేక దృష్టి
- బాలికలకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణాలు చేపడతాం

14



సమావేశానికి హాజరైన జనం

- తెలంగాణ పునర్నిర్మాణంలో కలిసి పనిచేద్దాం
- ముందే రాజీనామాలు చేస్తే బలిదానాలు జరిగేవా
- పేదింటి పెద్దదిక్కుగా సీఎం కేసీఆర్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

14

రాష్ట్రానికి పట్టిన చీడ కాంగ్రెస్సే

మస్కట్‌లో మహబూబ్‌నగర్ వాసి మృతి

- బతుకుదెరువు కోసం దేశం కాని దేశం వెళ్లి మృత్యువాత
- భవన నిర్మాణ పనులు చేస్తూ మూడో అంతస్థు పై నుంచి కిందపడి తీవ్రగాయాలు
- మస్కట్‌లోని ఆసుపత్రి ఐసీయూలో రెండు రోజులు..
- అమిస్తాపూర్‌లో విషాదఛాయలు

6




2017లో ప్రారంభమైన డార్జ్‌బాల్

తెలుసుకుందాం

మహబూబ్‌నగర్ క్రీడలు, జనవరి 5 : డార్జ్‌బాల్ అనే క్రీడ ఈ మధ్య కాలంలోనే ప్రారంభమైంది. వినడానికి కాస్త కొత్తగా ఉన్న ఈ క్రీడ గురించి డార్జ్‌బాల్ కోచ్ నిరంజన్ రావు మాటల్లోనే.. డార్జ్‌బాల్‌కు సంబంధించిన మైదానం దీర్ఘచతుర స్రాకారంలో ఉంటుంది. దాదాపు కబడ్డీ కోర్టు మాదిరిగా ఉంటుంది. కోర్టు పొడవు 18 మీటర్లు, వెడల్పు 9 మీటర్లు కాగా, కోర్టు మధ్యలో సెల్ఫ్ బార్డర్ ఉంటుంది. ఒక జట్టులో పది మంది క్రీడాకారులు ఉంటారు. మైదానంలో మాత్రం ఆరుగురే ఆడతారు. మొత్తం ఆట సమయంల 14 నిమిషాలు ఉంటుంది. మొదట 5 నిమిషాల చొప్పు రెండు భాగాల్లో ఆడతారు. మధ్యలో 4 నిమిషాలు విశ్రాంతి ఉంటుంది. విశ్రాంతి తర్వాత రెండో భాగం ఆటకు కోర్టు మారాల్సి ఉంటుంది. ఆటలో ఓ జట్టులోని క్రీడాకారులు బంతిని మరో జట్టు క్రీడాకారులపైకి తోసి తల భాగం కింద తగిలేలా చూస్తుంటారు. మొదట ఓ జట్టు సభ్యులు మరో జట్టు సభ్యుల పైకి విసురుతారు. అయితే తల కింద భాగంలో తగిలితే ఆ క్రీడాకారుడు ఔటైనట్లు రెఫరీ విజిల్ వేస్తారు. అప్పుడు అతను మైదానం నుంచి బయటకు వెళ్లాల్సి ఉంటుంది. ఒకవేళ బాల్ ను తప్పించుకోబోయి ఆటగాడు మైదానం సర్కిల్ దాటినా అతను ఔటైనట్లే లెక్క. పాయింట్ల ఆధారంగా విజేతను నిర్ణయిస్తారు.

ఇద్దరేసి రెఫరీలు, స్కోరర్స్..

డార్జ్‌బాల్ ఆట ఆడించడానికి ఇద్దరు రెఫరీలు, ఇద్దరు స్కోరర్స్, ఒకరు టెక్ కీపర్‌గా వ్యవహరిస్తారు. ఈ ఆట మొత్తం రెఫరీల పర్యవేక్షణలో నిర్వహిస్తారు. ఆట ప్రారంభంలోనే రెఫరీ విజిల్ వేసి రెండు జట్లకు సూచనలు ఇస్తారు.




డార్జ్‌బాల్ కోర్టు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

జాతీయ స్థాయి గుర్తింపే లక్ష్యం

» కె.బాల్‌రాజ్‌గౌడ్, పీయూ ఫిజికల్ డైరెక్టర్



పాలమూరు యూనివర్సిటీ, జనవరి 5 : జాతీయ స్థాయి ఆటల్లో పాలమూరు యూనివర్సిటీకి గుర్తింపు తీసుకు రావాలనే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని పీయూ ఫిజికల్ డైరెక్టర్ కె.బాల్‌రాజ్‌గౌడ్ అంటున్నారు. మహబూబ్‌నగర్‌లో 'ఆంధ్రజ్యోతి'కి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు..

యూనివర్సిటీలో స్పోర్ట్స్ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

యూనివర్సిటీని ఆల్ ఇండియా లెవల్‌లో విజయాలు సాధించేలా క్రీడాకారులను తయారు చేస్తున్నాం. నేను పీడీగా వచ్చినప్పుడు పీజీ ఫిల్డింగ్‌లో చిన్న మైదానం, చిన్న గదిలో జిమ్ పార్ట్స్ ఉండేవి. ఇంతకు మించి ఏమీ ఉండేవి కావు. అథ్లెటిక్స్ లాంటి వాటిపై ప్రాక్టీస్ చేయిస్తూ ఆటల్లో యూనివర్సిటీని అభివృద్ధి చేస్తూ వస్తున్నాం. 2016లో బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం కొన్ని నిధులు కేటాయించి ఇండోర్ స్టేడియాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఇండోర్ గేమ్స్‌పై శ్రద్ధ పెంచి కొన్ని విజయాలు నమోదు చేశాం.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ, సౌత్‌జోన్ గేమ్స్‌కు పీయూ జట్లు ఎప్పటి నుంచి వెళ్తున్నాయి..?

యూనివర్సిటీకి 2010లో స్వయంప్రతిపత్తి వచ్చింది. అప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలోని డిగ్రీ, పీజీ, బీఈడీ, డీఈడీ కళాశాలల విద్యార్థులు పీయూ అనుబంధంగా వచ్చారు. దీంతో క్రీడాకారులను గుర్తించి స్పోర్ట్స్ కండక్ట్ చేస్తున్నాం. 2013-14 విద్యా సంవత్సరం నుంచి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ, సౌత్ జోన్ గేమ్స్‌కు పీయూ జట్లను పంపుతున్నాం. మొదట్లో వాలీబాల్, కబడ్డీ, క్రాస్‌కంట్రీ పోటీలకు పంపాం. అనంతరం అంచలంచెలుగా యూనివర్సిటీ బడ్జెట్‌ను బట్టి 5, 7 జట్లను పెంచుతూ ఈ విద్యా సంవత్సరం13 ఈవెంట్లకు జట్లను పంపాం.

ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌లో పాల్గొన్న వారికి భవిష్యత్‌లో లాభాలేంటీ..?

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌లో పాల్గొంటేనే ధ్రువపత్రం ఇస్తారు. ఈ గేమ్స్‌లో సత్తా చాటిన వారికి నేరుగా జాతీయ స్థాయిలో ఆడే అవకాశాలు ఉంటాయి. అదే విధంగా ధ్రువపత్రాలతో పోలీసు, ఎయిర్‌ఫోర్స్, సైనిక్, రైల్వే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయి. పై చదువులకు కూడా సీట్లలో రిజర్వేషన్లు ఉంటాయి.

స్పోర్ట్స్ కోటాలో పీయూ విద్యార్థులు ఎంత మంది ఉద్యోగాలు సాధించారు..?

పాలమూరు యూనివర్సిటీ నుంచి ఇప్పటి వరకు స్పోర్ట్స్ కోటాలో 12 మంది ఉద్యోగాలు సాధించారు. అందులో ఒకరు ఎస్సైగా, మరొకరు సింగరేణిలో ఆఫీసర్‌తో పాటు మిగతా వారు పోలీస్, రైల్వే లాంటి శాఖల్లో ఉద్యోగాలు సాధించారు.

భవిష్యత్‌లో జాతీయ స్థాయి గేమ్స్‌కు జట్టును పంపేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

ఇప్పటివరకు పీయూ నుంచి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు 13 ఈవెంట్లలో పంపుతున్నాం. మరిన్ని ఈవెంట్లలో పాల్గొనేలా క్రీడాకారులను తయారు చేస్తాం. అందుకు కావల్సిన ఏర్పాట్లను వీసీ రాజారత్నం, స్పోర్ట్స్ బోర్డ్ కమిటీ ఏర్పాటు చేశారు. అందులో వీసీ చైర్మన్ రిజిస్ట్రార్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈవెంట్ల పెంపు వంటి విషయాలపై బోర్డుదే తుది నిర్ణయం అవుతుంది.

క్రీడా ఆణిముత్యాలు



హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అవసరం



ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పరంగా మరింత తోడ్పాటు అందాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలోనూ ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలి. నెలకోసారి సముదాయ సమావేశాలు నిర్వహించి తగిన ప్రణాళికను అందించాలి. అవసరమైన క్రీడా సామగ్రిని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉంచాలి. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో క్రీడా కోటాను పెంచి ఖచ్చితంగా అమలు చేయాలి.

● హైమావతి, ఫిజికల్ డైరెక్టర్

» టగ్ ఆఫ్ వార్‌లో రాణిస్తున్న చిన్నారులు

» తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయికి ఎంపిక

» ప్రశంసలందుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

గద్వాల అర్బన్, జనవరి 5 : జోగుళాంబ గద్వాల జిల్లాలో కవులు, కళాకారులు, సాహితీ వెత్తలే కాదు, క్రీడాకారులకూ కొదువలేదన్న విషయాన్ని చాటుతున్నారీ చిన్నారులు.. సాధారణ, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చిన వీరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.. క్రీడలపై ఉన్న మక్కువతో అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్‌లో రాణిస్తున్నారు.. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలకు చెందిన హరిత, శివశంకర్ టగ్ ఆఫ్ వార్‌లో ప్రతిభ చూపుతుండగా.. మరో విద్యార్థిని సరిత అథ్లెటిక్స్(పరుగు)లో సత్తా చాటుతోంది.. ప్రభుత్వ పరంగా తోడ్పాటు లభిస్తే జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు..

రైల్వే శాఖలో ఉద్యోగమే సరిత లక్ష్యం



పదో తరగతి చదువుతున్న సరిత 6వ తరగతి నుంచే రన్నింగ్‌పై ఆసక్తిని పెంచుకుంది. వ్యాయామ ఉపాధ్యాయురాలు హైమవతి మేడమే నాకు స్ఫూర్తి అని సరిత చెప్తుంది. ఆమె శిక్షణతో ఆటపై పట్టు సాధించి జిల్లా స్థాయి పోటీల్లో పలుమార్లు ప్రథమ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైంది. ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా 5కేఎం పరుగులో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాది డిసెంబర్‌లో వైజాగ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచింది. క్రీడా కోటాలో రైల్వే శాఖలో ఉద్యోగం పొందాలన్నదే తన లక్ష్యమని సరిత పేర్కొంటోంది.

పీడీ కావాలన్నదే హరిత లక్ష్యం..



ఆంగ్ల మాధ్యంలో 9వ తరగతి చదువుతున్న జి.హరితకు 7వ తరగతి నుంచే కబడ్డీపై ఆసక్తి పెరిగింది. దీంతో జిల్లా స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో పాల్గొంది. కొత్తగా గద్వాల జిల్లా ఏర్పాటయ్యాక 2016-17 సంవత్సరంలో తొలిసారిగా నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీల్లో సత్తా చాటి నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంది. అక్కడా సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. గతేడాది నవంబర్‌లో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున హరిత పాల్గొనగా రాష్ట్రం మూడో స్థానంలో నిలిచింది. క్రీడల్లో మరింత నైపుణ్యంతో రాణించడంతో పాటు ఫిజికల్ డైరెక్టర్ కావాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నానని హరిత పేర్కొంటోంది.

తొలి పయత్నంలోనే శివశంకర్ ప్రతిభ

ఆంగ్ల మాధ్యమంలో 8వ తరగతి చదువుతున్న శివశంకర్ 5వ తరగతి నుంచే కబడ్డీ, రన్నింగ్‌లో మెరుగైన ప్రతిభ కనబర్చేవాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో తొలిసారిగా 2016లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నాడు. 2017లో జయశంకర్ భూపాయపల్లిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరుగు పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచాడు. కొత్తగా ప్రవేశపెట్టిన టగ్ ఆఫ్ వార్ పోటీల్లో తొలి ప్రయత్నంలోనే జిల్లా టాపర్‌గా నిలిచాడు. అనంతరం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తనదైన ఆటతీరును కనబర్చి జాతీయ స్థాయికి అర్హత సాధించాడు. గతేడాది డిసెంబర్ 21 నుంచి 24 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తెలంగాణకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాడు. స్పోర్ట్స్ హాస్టల్‌లో సీటు సాధించి భారత సైన్యంలో చేరాలన్నది తన లక్ష్యమని శివశంకర్ చెప్తున్నాడు.



పునరావాస గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తా

కలెక్టర్ రొనాల్డ్ రోస్

మక్తల్‌టౌన్, జనవరి5: పునరావాస గ్రామంలోని సమస్యలన్ని పరిష్కరిస్తానని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శుక్రవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి, పునరావాస గ్రామ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సత్యారెడ్డి, నాగిరెడ్డితో కలిసి మాట్లాడారు. సంగంబండ ప్రాజెక్టు కిందపూర్తిగా ఇండ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు 725రోజులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.190 చొప్పున చెల్లిస్తామని కలెక్టర్ అన్నారు. సంగంబండ ప్రాజెక్టు కింద ఇండ్లు కోల్పోయిన 780మంది లబ్ధిదారులకు గాను 47మందికి ప్లాట్లు రాలేదని పునరావాస గ్రామ కమిటీ ఆయనకు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సంగంబండ రోడ్డులోని కస్తూర్బా బాలికల పాఠశాల పక్కన ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమిలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు అందిస్తామన్నారు. సంగంబండ ఆర్‌ఆర్‌సెంటర్‌లో ఒక అంగన్‌వాడీ సెంటర్ ఉందని గ్రామస్థులు తెలపగా చిన్నారులు ఎక్కువగా ఉండటంతో అదే గ్రామంలో ఒకే దగ్గర మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు చదువు చెప్పిస్తామని కలెక్టర్ అన్నారు. ఎక్కడైనా భూమి విక్రయానికి ఉంటే కొనుగోలు చేసి శ్మశాన వాటికకు కేటాయిస్తామన్నారు. వారితో మాట్లాడిన అనంతరం మక్తల్ వ్యవసాయ మార్కెట్‌కు వెళ్లి కంది కొనుగోలు కేద్రాన్ని పరిశీలించారు. రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ కిష్ణ ఆదిత్య, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, పునరావాస గ్రామ కమిటీ సభ్యుడు బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యారెడ్డి, బలరాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాగిరెడ్డిలు పాల్గొన్నారు.


మరికల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రొనాల్డ్ రోస్

పాఠశాలల తనిఖీ ..

మరికల్, జనవరి 5: మండల కేంద్రమైన మరికల్ దళితవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ఐఈసీపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థికి పాఠాలు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఎంతగానో ఉంటుందని కలెక్టర్ గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వైర విహారం చేస్తున్న పందులను చూసి అవాక్కయ్యారు. అక్కడున్న తాగునీటి బోరు, ట్యాంకు వద్ద అపరిశుభ్రతను చూసి ఇదేంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే శిథిలావస్తకు చేరుకున్న గదులను కూల్చివేసి పందులను పాఠశాల ఆవరణలోకి రాకుండా ప్రహరి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం-2ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చిన్నారులు సమాధానం ఇవ్వడంతో కలెక్టర్ ఆనందం వ్యక్తంచేశారు. అంగన్‌వాడీ టీచర్ భారతిని విద్యార్థులు నేర్చుకున్న పాఠాలపై ఆంగ్లలో జవాబులు ఇవ్వడంపై టీచర్‌ను అభినందించారు. పౌష్టిక ఆహారం గురించి వి ద్యార్థులకు, బాలింతలు, గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి జేసీ కృష్ణాదిత్య, డీఈఓ సోమిరెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిబంధనల ప్రకారమే నిధులు ఖర్చు చేయాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ రజిని


మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ రజిని

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి5: వైద్యఆరోగ్యశాఖ ద్వారా పీహెచ్‌సీలకు విడుదలవుతున్న నిధులను మార్గదర్శకాల ప్రకారమే ఖర్చు చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. రజిని ఆదేశించారు. శుక్రవారం పీహెచ్‌సీలలోని సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, అకౌంట్ ఇన్‌చార్జిలకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. వైద్యఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న అన్ని పథకాలకు సంబంధించిన నిధుల వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిధులు సకాలంలో నిబంధనల ప్రకారమే ఖర్చు చేసి రికార్డులలో వివరాలు పొందుపరచాలని, ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు.

పోలియో వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలి..

ఈనెల 28, 29, 30 తేదీలలో నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. పోలియో కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆమె ఆదేశించారు. ప్రోఫార్మాలపై శిక్షణ ఇచ్చిన యూనిసెఫ్ సర్వేలైన్స్ అధికారి రాఘవేంద్ర పాటిల్ వైద్యాధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. శశికాంత్, జిల్లా అకౌంట్ ఆఫీసర్ నాగరాజు, కార్యాలయ సూపరింటెండెంట్ జగదీష్, సెక్షన్ క్లర్క్ గిరిమోహన్ డా. కృష్ణ, జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ ఇస్తున్న సర్వేలైన్స్ అధికారి రాఘవేంద్ర పాటిల్

పాఠశాలల్లో విద్యార్థులకు వెజ్ బిర్యానీ

- ప్రతి శనివారం అదించాలి
- డీఈఓకు విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: పాఠశాల విద్యార్థులకు ప్రతి శనివారం వెజ్‌బిర్యాని అందించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ డీఈవోకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మధ్యాహ్న భోజనం పథకం అమలు జరుగుతున్న తీరుపై ఇప్పటికే కేంద్ర పరిశీలన బృందాలు పరిశీలించాయి. దీనికి సంబంధించిన నివేదికను కూడా కేంద్ర మానవ వనరులశాఖ అందజేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో కూరగాయలతో కూడిన శనగలు, బటానీలతో తయారు చేసిన బిర్యానిని విద్యార్థులకు అందించనుంది.


పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

జిల్లాలో లక్ష ఆరవై వేల మందికి మధ్యాహ్న భోజనం..

ప్రతి రోజు జిల్లాలోని 26 మండలాల్లో గల 1348 ప్రభుత్వ, లోకల్‌బాడి, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య అధికంగా పెరిగిందని విద్యాశాఖ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ప్రతి శనివారం తప్పనిసరిగా వెజ్ బిర్యాని అందించాలని డీఈఓలకు ఆదేశాలు ఇచ్చింది. డీఈఓలు సంబంధిత ఎంఈవోలకు అధికారులకు, హెడ్మాస్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు. యదావిధిగా మధ్యాహ్న భోజనం ఇచ్చే విధంగా అదే నిధులతో శనివారం విద్యార్థులకు ఈ బిర్యాని అందజేయాల్సి ఉంటుంది.

ఇంకా ఆదేశాలు రాలేదు : డీఈవో


డీఈఓ సోమిరెడ్డి

ప్రభుత్వం నుంచి మాకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రతిశనివారం విద్యార్థులకు వెజ్‌బిర్యాని అందజేయాలని సంబంధిత ఎంఈ ఓలకు, హెడ్మాస్టర్లకు ఆదేశాలు ఇస్తాం. వారితో సమావేశం నిర్వహించి పకడ్బందీగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

ప్రతి శనివారం మెనూ

ప్రతి శనివారం అందించే వెజ్ బిర్యాని ఒకే విధంగా కాకుండా కొంత మార్పు ఉండేలా ఈ మెనూ అమలు చేయాలని సూచించారు.

- మీల్ మేకర్ బిర్యాని, కూరగాయలతో కరి
- ఆకు కూరలు, పెసరపప్పు, బంగాళదుంప, మునగాకుతో కిచిడి, చట్నీ
- అన్నం, చిక్కుడు, పెసరపప్పు, కిచిడి, తదితర కూరలు
- టమాట బిర్యాని, ఎండు బటాని కూర.
- బటాని బిర్యాని, వివిధ కూరగాయలతో కర్రితో వడ్డించనున్నారు.

కేజీ కల్చర్‌తోనే మత్స్యకారుల అభివృద్ధి

మత్స్యశాఖ జిల్లా అధికారి ఖదీర్ అహ్మద్

దేవరకద్ర, జనవరి 5: కేజీకల్చర్‌తోనే మత్స్యకారులు లబ్ధిచేకూరి అభివృద్ధి చెందుతారని మత్స్యశాఖ జిల్లా అధికారి ఖదీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన కేజీ కల్చర్‌ను వనపర్తి జిల్లాలోని కొత్తకోట, శ్రీరంగపురం, గోపాల్‌దిన్నె గ్రామాలకు చెందిన మత్స్యకారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీకల్చర్ ఏర్పాటుకు ప్రభుత్వం 80 శాతం రాయితీ అందిస్తుందని మిగిలిన 20 శాతం మత్స్యకారులు భరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యశాఖ అధికారి రాధారోహిణి, ఎఫ్‌డీఓ మధుమోహన్, తదితరులు పాల్గొన్నారు.


కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో కేజీ కల్చర్‌ను పరిశీలిస్తున్న మత్స్యకారులు

[redacted] సంక్షిప్తం

పోలీస్‌స్టేషన్ల పనితీరును మెరుగుపరుచుకోవాలి

● డీజీపీ మహేందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి5: పోలీస్‌స్టేషన్ల పనితీరును ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని డీజీపీ మహేందర్‌రెడ్డి ఎస్పీలకు సూచించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాల ఎస్పీలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఆర్థిసం వత్సరంలో పోలీస్‌స్టేషన్లకు కావలసిన వసతుల గురించి చర్చించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే బాధితులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. అన్ని నేరాల పరిశోధనలో ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ బి అనురాధ, ఏఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ భాస్కర్ పాల్గొన్నారు.

పోలీస్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

డీఎస్పీ భాస్కర్


మాట్లాడుతున్న డీఎస్పీ భాస్కర్

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి5: పోలీస్ చట్టాలపై ప్రజలంతా అవగాహన పెంపొందించుకోవాలని డీఎస్పీ భాస్కర్ పిలుపునిచ్చారు. వన్ టౌన్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వీరన్నపేట హెచ్ ఎన్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటుచేసుకుని పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నారని, ఎటువంటి సమస్యలనైనా నేరుగా పోలీసులను సంప్రదించవచ్చన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇంటికి తాళంవేసి వెళ్ళేటపుడు సమాచారం అందించాలన్నారు.

ఇష్టపడి చదివితే దేనినైనా సాధించొచ్చు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చని డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో జిల్లా గణితఫోరం ఆధ్వర్యంలో గత నెల 22న నిర్వహించిన గణిత పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. దీనికి డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణిత ఫోరం అధ్యక్షుడు అప్పారావు, ప్రధాన కార్యదర్శి రాములు, విజయ్‌కుమార్, గోవర్దన్ గౌడ్, రవిశంకర్, మురళికృష్ణ, వెంకటేశ్వర్లుగౌడ్, శోభ, సెక్టోరియల్ హేమచంద్రుడు, చంద్రశేఖర్ ఉన్నారు.

మహబూబ్‌నగర్ సిటీ

వేతన సవరణ కోసం ఆర్‌టీసీ కార్మికుల ధర్నా

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 5 : కేంద్రం ప్రవేశపెట్టిన మోటార్ సైకిల్ యాక్ట్ నిరసిస్తూ, వేతన సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ శుక్రవారం స్థానిక బస్సు డిపో ముందు గేట్ ధర్నా నిర్వహించారు. నాయకులు జి.ఎల్. గౌడ్, బసప్ప,శ్రీనివాసులు,అరవింద్‌కుమార్, కళావతి పాల్గొన్నారు.



గేట్ ధర్నా నిర్వహిస్తున్న టీఎంయూ నాయకులు



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	2 కంట్రీస్
వెంకటాద్రి	ఒక్క క్షణం
వెంకటేశ్వర గోల్డ్	హలో
మహేశ్వరి	సాగర కన్యలు
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	8	క్యాప్సికమ్	40
వంకాయ	20	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	32
బెండ	40	బీట్‌రూట్	36
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	14
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	44	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్ టౌన్ సీఐ	9440795706
టూటౌన్ సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్ టౌన్ ఎస్సై	9440795704
టూటౌన్ ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522



మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

కంకర వేశారు..
బీటీ మరిచారు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- ప్రమాదాలకు గురవుతున్న స్థానికులు
- స్పందించని స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు



వీరన్నపేటలో ఇలా కంకరవేసి వదిలేసిన రోడ్డు

వీరన్నపేట, జనవరి 5 : పట్టణంలోని వీరన్నపేటలో పలు చోట్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేసేందుకు కంకర పోశారు. కానీ బీటీ వేయకుండా మరిచిపోయారు. ఇలా ఏడాది కావస్తున్నా రోడ్లు వేయకపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు వేగంగా వెళ్తున్నప్పుడు కంకర రాళ్లు ఇళ్లలోకి దూసుకొస్తున్నాయని, చుట్టు పక్కల దుకాణాదారులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకులు ప్రమాదాలకు గురవుతున్నామని అంటున్నారు. పలుమార్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

టైర్లన్నీ దెబ్బతింటున్నాయి



మా కాలనీలో కం కరపోసి వదిలేసిన రో డ్లు చాలా ఉన్నాయి. మిగితా ఆటో డ్రైవర్లు వీరన్నపేటకు ప్యాసిం జర్లను ఎక్కించుకునేం దుకు జంకుతున్నారు. ఎందుకంటే రూ. 10కి పోయి కంకరరోడ్లపైన టైర్లు దెబ్బతింటా యని అంటున్నారు. మేము స్థానికులం కాబట్టి తప్పని పరిస్థితుల్లో వాహనాన్ని నడుపుతున్నా. నెలకే టైర్లు దెబ్బతింటు న్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్లు వేయిస్తే బాగుంటుంది.

- అశోక్, ఆటో డ్రైవర్, వీరన్నపేట

చిల్డ్రన్స్ హోమ్స్‌లో ఇంటి వాతావరణం కల్పించాలి

- డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ , జనవరి 5: బడీడు పిల్లలకు వసతిని కల్పిస్తున్న చిల్డ్రన్స్ హోమ్స్‌ల్లో ఇంటి వాతావరణం కల్పించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. వెంకటేశ్వర్లు సూచించారు. డీఆర్‌ఓ కార్యాలయంలో శుక్రవారం ఆపరేషన్ స్మైల్ 4వ విడత కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లాలో 8హోమ్స్ ఉన్నాయి, ఈనెల 8లోగా సందర్శించి వాటిస్థితి గతులను పరిశీలించాలని, సంబంధిత ప్రతినిధులతో మాట్లాడి ఇంటి వాతావరణాన్ని కల్పించే విధంగా హోమ్స్‌ను తయారు చేయాలని ఆదేశించారు. ఈ నెల 9 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి, 5నుంచి18ఏళ్ల లోపు బడిమానేసిన, బడికి పోని బాలబాలికలను గుర్తించి హోమ్స్‌ల్లో చేర్పించాలని సూచించారు. జైలు వాతావరణం కాకుండా టీవీ, ఆటలు, పాటలు, తదితర ఎంటర్‌టైన్ మెంట్‌ను కల్పించాలని తెలిపారు. ఆడ పిల్లలను కేజీబీవీల్లో, మగ పిల్లలను ఆర్‌బీసీలో లేదా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ హోమ్స్‌లో చేర్పించాల న్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ శంకరాచారి, డీసీపీఓ నర్మద, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సయ్యద్ అహ్మద్, ఎన్ సీఎల్‌పీ రాజేశ్వర్, చైల్డ్ లైన్ రమేష్, శిశుగృహ మేనేజర్ గణేష్, ఏఎంఓ హేమచంద్రుడు హెల్త్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జేజేబీ, సీడబ్ల్యూసీ సభ్యులు నాగలక్ష్మి, మాధురి, ఎన్ జీఓ లక్ష్మణ్, స్టేట్ హోమ్ ఆఫీసర్ స్వాతి చిల్డ్రన్స్ హోమ్ సూపరింటెండెంట్ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీని అమలు చేయాలి

- మంత్రి లక్ష్మారెడ్డికి యాక్టు 30 వర్తించదా...?
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణయ్య
- బీజేపీ జిల్లా కార్యాలయం ముందు ధర్నా



బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రవీంద్రనగర్,(పాలమూరు), జనవరి 5 : బీజేపీ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టి ఆమోదింప చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణయ్య డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లుపెట్టి ఆమోదింపచేయాలని శుక్రవారం బీజేపీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 24ఏళ్లనుంచి మందకృష్ణ శాంతియుతంగా ఉద్యమాన్ని చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వం అణచివేయాలని చూస్తోందన్నారు. ప్రజా సంఘాలు చిన్న ఆందోళనలు చేస్తే యాక్టు 30 అమలులో ఉందని ప్రభుత్వం, పోలీసులు చెబుతున్నారు.... మరి మంత్రి లక్ష్మారెడ్డి శుక్రవారం పెద్దఎత్తున బైక్‌ర్యాలీ చేపడితే యాక్టు 30 మంత్రికి వర్తించదా.... ? అని ప్రశ్నించారు. మామీద ఎందుకు నిర్బంధం అమలు చేస్తున్నారు.. ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ధర్నాలో డంగు అంజనేయులు, సాయిబాబా, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి కాలనీలో
మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ సేవలు



కాలనీలో ఏర్పాటు చేసిన మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్

మెట్టుగడ్డ, జనవరి5: పట్టణంలోని ప్రధాన కాలనీలలో పద్మావతి కాలనీ కూడా ఉంది. ఈ కాలనీలో దాదాపు 3వేల వరకు జనాభా ఉంటుంది. అయితే వారం రోజులుగా కాలనీ వాసులు విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారు. అసలే చలికాలం కావడంతో కరెంటు కోతలతో సతమతమవుతున్నారు. దీంతో దోమల నుంచి విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్న విద్యుత్ శాఖ కాలనీ వాసులకు ఎలాంటి అంతరాయం, ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే ఆ కాలనీలో మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసింది. వారం రోజులుగా ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యుత్ సరఫరా అవుతుంది. ఇదివరకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం, ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తడంతో విద్యుత్ అంతరాయం కలిగింది. దాన్ని నివారించేందుకు విద్యుత్ శాఖ మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్‌ను అందిస్తోంది. మరో ఒకటి, రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు పనులు పూర్తి చేసి నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

అర్థమేటిక్‌లో విద్యార్థులకు మెలకువలు

- బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ విద్యాసాగర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: విద్యార్థులు అర్థమేటిక్‌లో మంచి నైపుణ్యాలు సాధిస్తే పోటీపరీక్షలో మంచి ఫలితాలు వస్తాయని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని బీసీ కళాశాల వసతి గృహం విద్యార్థులకు అర్థమెటిక్‌లో మెలుకువలు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడిసర్కిల్ ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం చూచించిన విధంగా శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ బీసీ అభివృద్ధిశాఖ అధికారి కృష్ణమాచారి, స్టడీసర్కిల్ సిబ్బంది పి.మహేష్, యం.శివశంకర్, బందెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో షీటీమ్‌పై అవగాహన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5 : జిల్లా కేంద్రంలో ఎన్ టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో షీటీమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి సీఐ సీతయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు షీటీమ్స్‌పై అవగాహన కల్పించారు. మహిళ, బాలికలను పోకిరీలు వేధిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హుమెరా సయ్యద్, ఏఎస్సై సాయినిర్మల, ఎన్ సీసీ అధికారి రాజేశ్వరి, ఎన్ ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్స్ డా.మెర్సివసంత, రాజేందర్‌జీ, పుష్పలతపాల్గొన్నారు.

● **కళాశాలలో దంతవైద్య శిబిరం:**

ఎన్టీఆర్ మహిళా ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ పి.రవికుమార్, డా.అంబిక, అనిల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.హుమెర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్చర్ల

'భూరికార్డుల ప్రక్షాళనను సద్వినియోగం చేసుకోవాలి'

నవాబ్‌పేట, జనవరి 5: మండలంలోని కొండాపూర్‌లో శుక్రవారం నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాసులు హాజరై, రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన భూరికార్డుల సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జమ్మ, మాజీ సర్పంచ్ యాదయ్య, శాంతయ్య, శంకర్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

సంక్షిప్తంగా..

ఊపందుకున్న కంది కొనుగోళ్లు

జడ్చర్ల అర్బన్, జనవరి 5: జడ్చర్ల కాటన్ మార్కెట్‌లో హాకా ఆధ్వర్యంలో చేపట్టిన కంది కొనుగోళ్లు ఊపందుకున్నాయి. చుట్టుపక్కల మండలాలైన తిమ్మాజిపేట, బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్, భూత్పూర్ మండలాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో కందులను విక్రయించటానికి వస్తున్నారు. క్వింటాల్‌కు రూ.5,450 మద్దతు ధరతో కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని బాదేపల్లి పీఏసీఎస్ సీఈవో యాదగిరి తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జడ్చర్ల అర్బన్, జనవరి 5: జడ్చర్ల మండల పద్మశాలి సంఘం, గిరిజన ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌లను మంత్రి లక్ష్మారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పద్మశాలి క్యాలెండర్‌ను హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో, గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో రేపు ముగ్గులు, వంటల పోటీలు

జడ్చర్ల, జనవరి 5: పట్టణ ఆర్యవైశ్య మహిళాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కన్యక పరమేశ్వరీదేవి ఆలయంలో ముగ్గులు, వంటల పోటీలను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షురాలు పద్మలీల శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన యువతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, విజేతలకు బహుమతులను అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

'గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి'

జడ్చర్ల అర్బన్, జనవరి 5: గ్రామాల్లో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు సైతం దృష్టి సారించటంలో విఫలం అవుతున్నారని, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని టీమాస్ నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండలంలోని చర్లపల్లి గ్రామంలో టీమాస్ ఇంటింటి ఉద్యమ బాట శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో కలిసి గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో బాలకృష్ణ, జగన్, శంకర్, పరుశురాం, అంజి, సుదర్శన్, బాలిన్నయ్య, బాల్‌నర్సయ్య, దస్తగిరి, రాజశేఖర్ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

నవాబ్‌పేట, జనవరి 5: మండలంలోని దర్పల్లిలో శుక్రవారం డీబీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు ఏర్పాటుచేయాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో తహసీల్దార్ పూజలు

జడ్చర్ల, జనవరి 5: బాదేపల్లి శాంతినగర్‌కాలనీలోని మార్కండేయస్వామి దేవాలయంలో శుక్రవారం తహసీల్దార్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను పద్మశాలీ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో వర్కాలమురళీ, శ్రీరాం, చంద్రమౌళి, నారాయణ, నరేశ్ తదితరులున్నారు.

పట్టణాన్ని సుందరంగా నిర్మించుకుందాం

» వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి

» బాదేపల్లిలో శివాజీ విగ్రహం ఆవిష్కరణ

జడ్చర్ల, జనవరి 5: పట్టణాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించుకుందామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. బాదేపల్లి పట్టణంలోని పాతబజారు హనుమాన్ దేవాలయ సమీపంలోని చౌరస్తాలో అభయసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివాజీ విగ్రహాన్ని శుక్రవారం మంత్రి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, మురుగుకాలువల నిర్మాణంతో పాటు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. గడిచిన 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 40 నెలల్లోనే చేపట్టామన్నారు. అనంతరం అభయసేన యూత్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యూత్ సభ్యులతో పాటు, పట్టణవాసులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీశంకర్ నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, యూత్ సభ్యులు ధరమ్‌సింగ్, శివ, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్, నాయకులు ఇమ్ము, మురళీ, కాట్రేపల్లిలక్ష్మయ్య, సీతారాంరావు‌వర్, దేవా, కోడ్గల్‌యాదయ్య, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి



జడ్చర్ల

వెంకటరమణ :	మాతంగి
దేవి :	అమేజింగ్
రాఘవేంద్ర :	సారథి
శ్రీనివాస :	ఎంసీఏ

ఎంపీడీఓల ఫోన్ నెంబర్లు

జడ్చర్ల :	8008901011
మిడ్జిల్ :	8008901022
బాలానగర్ :	8008901006
నవాబ్‌పేట :	8008901023

హక్కుల సాధన కోసం ఏకం కావాలి

- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాస్‌రాంనాయక్

జడ్చర్ల అర్బన్, జనవరి 5: హక్కుల సాధన కోసం లంబాడీలు ఏకం కావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాస్‌రాంనాయక్ పిలుపునిచ్చారు. ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని భవానీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా స్థాయి లంబాడీల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకే గోండులను లంబాడీలపైకి ఉసిగొల్పి సమస్యను పక్కదోవ పట్టిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా లంబాడీలపై జరుగుతున్న దాడులను ఆపి, తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్, జీవీఎస్ నాయకులు శాంతి, ఇందర్‌రాథోడ్, గణేష్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్‌నాయక్, లోకేష్‌నాయక్, నరేష్‌నాయక్, గోవింద్‌నాయక్, గోపాల్‌నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

30 యాక్ట్ నిబంధనలు మంత్రికి వర్తించవా..?

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వినోద్‌మాదిగ

జడ్చర్ల అర్బన్, జనవరి 5: జిల్లావ్యాప్తంగా పోలీసులు అమలుచేస్తున్న 30 యాక్ట్ నిబంధనలు మాదిగలకే గానీ మంత్రి లక్ష్మారెడ్డికి వర్తించవా అంటూ ఎమ్మార్పీఎస్ జడ్చర్ల మండల అధ్యక్షుడు వినోద్‌మాదిగ ప్రశ్నించారు. బీజేపీ కార్యాలయాల ముట్టడిని పోలీసులు అడ్డుకోవటాన్ని నిరసిస్తూ జడ్చర్లలోని అంబేద్కర్ కూడలిలో సమితి నాయకుల శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కార్యాలయాల ముట్టడికి తాము ప్రయత్నిస్తే 30 యాక్ట్ ఉందని అడ్డుకున్న పోలీసులు, మిడ్జిల్‌లో మంత్రి బహిరంగ సభ, మోటార్‌సైకిల్ ర్యాలీకి అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పోలీసుల తీరును విమర్శిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో భీంరాజ్, యాదయ్య, శ్రీశైలం, చెన్నకేశవులు తదితరులున్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి

అంబేద్కర్ పూలే జాతర కమిటీ రాష్ట్ర నాయకుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

జడ్చర్ల అర్బన్, జనవరి 5: పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంబేద్కర్, పూలే జాతర కమిటీ రాష్ట్ర నాయకుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 29న హైదరాబాద్‌లోని నిజాం కళాశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన పూలే, అంబేద్కర్ జాతర ప్రచార యాత్ర శుక్రవారం జడ్చర్లకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బహుజన నాయకులు యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర నాయకుడు గండిగళ్ల సుధాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మ్యాకల నరేందర్‌గౌడ్, తిరుపతి రవీందర్, బచ్చలికూరలక్ష్మయ్య, వీరస్వామిమాదిగ, శంకర్, ఆనంద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఢిల్లీ బృందం పరిశీలన

జడ్చర్ల అర్బన్, జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై శుక్రవారం ఢిల్లీ బృందం బాదేపల్లి నగర పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి ఆధారాలను పరిశీలించింది. బృందం సీనియర్ అసోసియేట్ ప్రశాంత్ ఆధ్వర్యంలో సభ్యులు చెత్త సేకరణ ప్రక్రియ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మల, మూత్ర విసర్జనకు చేపట్టిన చర్యలు, ప్రస్తుతం పట్టణ ప్రజలు అవలంబిస్తున్న విధానం, తదితర అంశాలకు సంబంధించి చేపట్టిన చర్యలు, అందుకు చేసిన ఖర్చులు తదితర అంశాల గురించి రికార్డులు పరిశీలించారు. కాగా, పంచాయతీకి ఎలాంటి గ్రేడింగ్ రావచ్చనే అంశంపై కొంత సందిగ్ధ చోటుచేసుకుందని కమిషనర్ సునిత పేర్కొన్నారు.

పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు

జడ్చర్ల, జనవరి 5: బాదేపల్లి బాలుర జడ్పీహెచ్ఎస్, మండలంలోని మాచారం ప్రాథమిక పాఠశాలలను విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు కస్నానాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో ఎల్ఈపీ, సీసీఈ, 3ఆర్, స్కూల్‌బ్యాగ్ వెయిటేజీలను ఆయన పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

'విద్యాబోధన సక్రమంగా నిర్వర్తించాలి'

మిడ్జిల్, జనవరి 5: మండలంలోని బోయిన్‌పల్లి పీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మిడ్జిల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను శుక్రవారం స్టేట్ మానిటరింగ్ అధికారి కస్నానాయక్, బాలయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో సమగ్ర మూల్యాంకన, యూనిట్ టెస్టులు, మధ్యాహ్న భోజనం తదితర వాటిని పరిశీలించారు. అధికారి వెంట సీఆర్పీ గోపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వికలాంగ విద్యార్థులకు ఆర్థిక సహాయం

జడ్చర్ల, జనవరి 5: ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలోని వికలాంగ విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాలికల కళాశాలకు చెందిన సుజాత, బాలుర కళాశాలకు చెందిన శంకర్‌ల మూడు చక్రాల బండి మరమ్మతుల కోసం రూ.3200 నగదును తహసీల్దార్ లక్ష్మీనారాయణ అందించారు. కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ నసీమ్‌ఫాతిమా, చిత్తనూరిఈశ్వర్, శ్రీరాం, ఆనంద్‌గౌడ్, కోదండరామ్, తిరుపతమ్మ, తపతి, హేమలత పాల్గొన్నారు.

'వివేకానందుని ఆశయాలు కొనసాగించాలి'

నవాబ్‌పేట, జనవరి 5: యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా స్వామి వివేకానందుని జీవితచరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని యన్మనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత స్వయం ఉపాధితో పాటు, మహనీయుల ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పరిషత్ నాయకులు నరేష్, శ్రీరాం, దవళేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేయర్‌డేకు తరలిన క్రిస్టియన్‌లు

జడ్చర్ల, జనవరి 5: సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జాతీయ ప్రేయర్‌డేకు జడ్చర్ల నుంచి క్రిస్టియన్‌లు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఏజెంల్ మినిస్ట్రీస్ సంస్థ ఫౌండర్ అన్నేగ్రహమ్‌లోట్ల్ నిర్వహిస్తున్న ప్రేయర్‌డేకు తరలివెళ్లారు. ప్రీతమ్, రూబెన్‌తో పాటు పలువురున్నారు.

మత్స్యకార మహాగర్జనకు తరలివెళ్లిన మత్స్యకార్మికులు

జడ్చర్ల, జనవరి 5: శంషాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు శుక్రవారం జడ్చర్ల నుంచి మత్స్యకార్మికసంఘం, మత్స్యకారులు తరలివెళ్లారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి వివిధ వాహనాలలో సంఘం జిల్లా కార్యదర్శి తెలుగుసత్తయ్య ఆధ్వర్యంలో కృష్ణయ్య, వెంకటయ్య, శాంతయ్య, రాములు, అనంతయ్య, ఎల్లయ్య, మల్లయ్య, భీంరాజ్, చెన్నయ్య, శేఖర్ తదితరులు తరలివెళ్లారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

మిడ్జిల్, జనవరి 5: మండలంలో వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ సంఖ్యలో మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో శుక్రవారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీల సంఘం మాజీ మండల అధ్యక్షురాలు ఎన్నం పద్మసత్యనారాయణగుప్త, నాయకులు చెల్మారెడ్డి, సత్యంగుప్త, నర్సింహారెడ్డి, వాడ్యాల సర్పంచ్ యాదమ్మ, కొత్తూర్ మాజీ సర్పంచ్ బాలమణితో పాటు మొత్తం 2వేల మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌బాద్మి, రాష్ట్ర సహాయకార్యదర్శి వాల్యానాయక్, ఎంపీపీలు దీపాగోపాల్‌రెడ్డి, లక్ష్మీశంకర్‌నాయక్, శ్రీనివాసులు, జడ్పీటీసీ సభ్యులు పైమావతిబాల్‌రెడ్డి, సుహాసిని, వైస్ ఎంపీపీ సుదర్శన్, రైతు సమన్వయ సంఘం మండల కోఆర్డినేటర్లు శ్యామల్‌రెడ్డి, బాలయ్య, మార్కెట్ చైర్మన్ శోభాగోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు గోపాల్‌మాదిరాజ్, జగన్‌గౌడ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లయ్యయాదవ్, శ్రీనివాస్‌గుప్త, బాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్, ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ ప్రకాష్‌గుప్త, ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీనువాస్‌గౌడ్, సురేందర్‌గౌడ్, చెన్నయ్య, సరోజయాదయ్య, అంబాచారి, ఉపేందర్‌రెడ్డి, వెంకటసాగర్, నర్సింములు, కృష్ణయ్య, ఆంజనేయులు, వరుణ్‌రాజ్, నిరంజన్, శేఖర్, అయ్యప్పరెడ్డి, రాఘవేందర్, శేఖర్, శ్రీకాంత్, మల్లికార్జున్, బీరప్ప తదితరులున్నారు.

నారాయణపేట

'సమైక్య పోరాటానికి సన్నద్ధమవుదాం'

నారాయణపేట రూరల్, జనవరి 5 : న్యాయవాదుల సమస్యలపై గళమెత్తేందుకు ఈనెల 20న జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్‌లో నిర్వహించనున్న సమైక్య పోరాట సమావేశానికి న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం గోపాల్‌లు కోరారు. స్థానిక కోర్టు న్యాయవాదుల గదిలో శుక్రవారం వారు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సీతా రామరావు, వెంకట్రాములుగౌడ్, రఘువీర్‌యాదవ్, రాజేశ్వర్‌గౌడ్, కోట్లరాజవర్ధన్‌రెడ్డి, మల్లికార్జున్, నర్సములు, వెంకట్‌రాజ్, నారాయణ, శివరాజ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బాధితులకు చెక్కుల పంపిణీ

నారాయణపేట రూరల్, జనవరి 5 : నియోజకవర్గంలోని వివిధ గ్రామాల బాధితులకు గురువారం రాత్రి ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. హనుమాన్‌పల్లి శేఖర్‌కు రూ.50వేలు, సయ్యద్ ఉస్మాన్‌కు రూ.12వేలు, కిష్టాపూర్ వైష్ణవికి రూ.36వేలు, కొల్లంపల్లి నన్నేసాబ్‌కు రూ.56వేలు, మల్‌రెడ్డిపల్లి లక్ష్మీకి రూ.24వేలు అందించారు.

రైతు కుటుంబానికి రూ.4లక్షలు

భైరంకొండ గ్రామానికి చెందిన ఓ రైతు ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి రూ.4 లక్షల చెక్కును అందించారు.

సామాజిక తనిఖీ సిబ్బంది పర్యటన

నారాయణపేట రూరల్, జనవరి 5 : మండలంలోని బోయిన్‌పల్లి, లక్ష్మీపూర్, సింగారం, జాజాపూర్, పేరపళ్ల, అమ్మిరెడ్డిపల్లి, శేర్నపల్లి తదితర గ్రామాల్లో ఉపాధి సామాజిక సిబ్బంది పర్యటించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. గతేడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు రూ.3కోట్ల38లక్షలతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీలో భాగంగా పరిశీలన చేపడుతున్నట్లు ఎస్సార్పీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

కుళాయి కొత్త కనెక్షన్లకు బ్రేక్

నారాయణపేట, జనవరి 5 : వేసవి ముంచుకొస్తున్నా తాగునీటి ఎద్దడిని నియంత్రించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం నుంచి కుళాయి కొత్త కనెక్షన్లకు బ్రేక్ వేస్తూ కమిషనర్ సురేష్ మున్సిపల్ కార్యాలయానికి నోటీస్ బోర్డును ఏర్పాటు చేయించారు. వేసవి తర్వాతే నీటి కుళాయి కొత్త కనెక్షన్లకు దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు.

శబరికి తరలిన స్వాములు

నారాయణపేట, జనవరి 5 : స్థానిక శబరి పీఠం సన్నిదానంలో 30 మంది స్వాములు ఇరుముడి కట్టుకొని శుక్రవారం ఐదు వాహనాల్లో శబరికి తరలివెళ్లారు. కార్యక్రమంలో అప్పి, శంకర్‌రెడ్డి, కిశోర్‌గౌడ్, కాకర్ల భీమయ్య బాబు, గట్టు విజయ్, కృష్ణ, జి.వెంకటేష్, శేఖర్, రాము తదితరులున్నారు.

ప్రిన్సిపాల్‌కు పీఈటీల సన్మానం

నారాయణపేట, జనవరి 5 : స్థానిక ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్ సత్యభాస్కర్‌రెడ్డిని శుక్రవారం పీఈటీల డివిజన్ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పారిజాత, స్వాతి, ప్రవీణ్ బేగం, ఈదప్ప, రము, శ్రీనివాస్, రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

భగీరథ పనుల పరిశీలన

నారాయణపేట రూరల్, జనవరి 5 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులను శుక్రవారం చీఫ్ ఇంజనీర్ కృపాకర్‌రెడ్డి పరిశీలించారు. పేట, దామరగిద్ద మండలాల్లోని సింగారం, శ్యాసన్‌పల్లి, పేరపళ్ల మీదితండా, ఉద్మల్‌గిద్ద, వత్తుగుండ్ల, అన్నాసాగర్, ఉలిగుండం గ్రామాల్లో చేపట్టిన పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈయన వెంట వెంకటేష్, చెన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాఘవేంద్రప్రసాద్, సుమన్‌బాబు ఉన్నారు.

టీఎంయూ ఆధ్వర్యంలో గేట్ ధర్నా

నారాయణపేట, జనవరి 5 : కేంద్ర రవాణా చట్టానికి వ్యతిరేకంగా స్థానిక ఆర్టీసీ డిపోలో టీఎంయూ ఆధ్వర్యంలో శుక్రవారం గేట్‌ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్, గోపిచంద్, నాగేందర్, లింగప్ప, చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పారిశుధ్యం..
గాడిలో పడేదెన్నడో..?

- కంపుకొడుతున్న పలు వీధులు
- ఇన్ చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్‌తోనే నెట్టుకొస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న పేట వాసులు
- చక్కదిద్దేందుకు ఐదు మినీ ఆటోలు, రెండు ట్రాక్టర్ల కొనుగోళ్లకు కసరత్తు

నారాయణపేట, జనవరి 5 : పేట మున్సిపాలిటీలో పారిశుధ్య సేవలు ఎప్పుడు గాడిలోకి వస్తాయోనని పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. మారుమూల వీధుల్లో లోపించిన పారిశుధ్యంతో పందులు స్వైర విహారం చేస్తూ మురుగునీటి నిల్వల దుర్వాసనతో జనం ఇబ్బందులు పడుతున్నారు. 23 వార్డుల్లో 50 వేల జనాభాతో నాల్గు జోన్లతో 8,869 నివాసాలు, దుకాణ సముదాయాలతో పట్టణం విస్తరించి ఉంది. నిత్యం 15 టన్నుల వరకు చెత్త పోగవుతుండగా మున్సిపాలిటీ నుంచి కేవలం 12 టన్నుల చెత్తను మాత్రమే తొలగిస్తున్నారు. మిగతా మూడు టన్నుల చెత్త మారుమూల వీధుల్లో అలాగే ఉండిపోతోంది. రెగ్యులర్ శానిటరీ ఇన్ స్పెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో మున్సిపల్ అధికార పాలక యంత్రాంగం ఆ శాఖకు ఇద్దరు శానిటరీ ఇన్ స్పెక్టర్లను నియమించి అందులో చెన్నకేశవులుకు 1నుంచి 8 వార్డులు, శ్రీధర్‌కు 9నుంచి 23 వార్డుల పర్యవేక్షణ నిమిత్తం బాధ్యతలను అప్పగించింది. మున్సిపాలిటీకి చెందిన రెండు ట్రాక్టర్లు ఉండగా ఒక ప్రైవేటు ట్రాక్టర్‌తో చెత్తను సేకరించి వల్లంపల్లి మార్గంలో ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. పట్టణ జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బంది లేకపోవడం, ఉన్న వారితోనే నెట్టుకొస్తున్నారు. తడి, పొడి చెత్త వేర్వేరు సేకరణ కార్యరూపం దాల్చలేదు. పదేళ్లగా మూడు పర్యాయాలు తీసుకువచ్చిన ట్రైసైకిళ్లు కొన్ని రోజులు పనిచేసి తుప్పుబట్టి మూలకు చేరాయి. మారుమూల వీధుల్లో ట్రాక్టర్లు వెళ్లక ట్రైసైకిళ్లు మూలకు చేరడంతో చెత్త తరలించేందుకు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. పారిశుధ్య సేవలు గాడిలోకి తెచ్చేందుకు టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్న చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ కొత్తగా 3 ట్రాక్టర్లను, 5 మినీ ఆటోలను కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మినీ మహేంద్ర ఆటో వీధుల్లో తిరిగేందుకు అవకాశం ఉందా? లేదా? అన్న అంశంపై ప్రత్యక్షంగా ట్రయల్ రన్‌ను అధికారులు శుక్రవారం నిర్వహించారు. వీధుల్లో వెళ్లేందుకు మినీ ఆటో అవకాశం ఉండడంతో వీటిని ఐదు కొనుగోలు చేయాలని మున్సిపల్ పాలక అధికార యంత్రాంగం నిర్ణయించింది. తడి, పొడి చెత్తలను పోగు చేసేందుకు వచ్చేనెలలో ప్రతి ఇంటికి రెండు ప్లాస్టిక్ బుట్టలను అందించాలని సంకల్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ 12, 13 వార్డుల్లోని ఇళ్లకు చెత్త పోగు కోసం ఇటీవల బిన్ డబ్బాలను పంపిణీ చేశారు. కాగా ప్రజలు కూడా చెత్త చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వ్యక్తిగత పారిశుధ్యంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు తమ వంతు స్వచ్ఛ సంరక్షణకు చేయూతనందించేందుకు ముందుకు రావాల్సిన అవసరమెంతైన ఉంది. సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య ఆదేశాలతో పట్టణంలో పందుల ఏరివేత, దోమల నివారణ కోసం మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి రెండు సార్లు వేకువ జామునే బస్తీబాట నిర్వహించి పందుల స్వైర విహారంపై అధికారులపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.


హాజీఖాన్ పేటలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త


సత్యసాయి కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

పారిశుధ్య సేవలు మెరుగు పరుస్తాం..



ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి సహకారంతో మంత్రి కేటీఆర్ చేయూతతో మున్సిపాలిటీకి కొత్తగా 3 ట్రాక్టర్లను, 5 మినీ ఆటోలను తీసుకువస్తున్నాం. త్వరలోనే తడి, పొడి చెత్త వేసేందుకు బుట్టలను ప్రతి ఇంటికి రెండు అందజేస్తాం. రెగ్యులర్ శానిటరీ ఇన్ స్పెక్టర్ లేకపోవడంతో పాటు సిబ్బంది కొరతతో పారిశుధ్య సేవలను చక్కదిద్దేందుకు ఇబ్బందిగా మారింది. త్వరలోనే అన్ని చర్యలు తీసుకొని పారిశుధ్య సేవలను గాడిలోకి తెస్తాం.

• గందె అనసూయ చంద్రకాంత్
చైర్‌పర్సన్, నారాయణపేట

సుంగడి పేరిట ధాన్యం తీసుకోవద్దు

- బీకేఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకోబా, లక్ష్మీకాంత్ లు

నారాయణపేట, జనవరి 5 : అరకొరగా ఉన్న హాకా కాటాలు, ఆపై రైతులే ధాన్యం బస్తాలను దింపుకొని రంగులు వేసుకొని తూకాలు చేసుకుంటున్నా హామాలీలు సుంగడి పేరిట కంది ధాన్యం తీసుకోవడం తగదని, సుంగడి తీసుకోవడాన్ని నియంత్రించాలని బీకేఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకోబా, లక్ష్మీకాంత్ లు డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తహసీల్దార్ పార్థసారథి, కార్యదర్శి లక్ష్మీనారాయణలు, బీకేఎస్ నాయకుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. బస్తాకు హాకా ఇస్తున్న రూ.15 హమాలీలు పొందుతున్నా రైతుల నుంచి ధాన్యం తీసుకోవడం తగదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో హమాలీ సంఘం నుంచి తాము ధాన్యం తీసుకోబోమని అధ్యక్షుడు హన్మంతు స్పష్టం చేశారు. ఉదయం 9గంటలకే కాటాలు ప్రారంభమయ్యేలా చూడాలని, కాటాల సంఖ్యను పెంచి దడవాయిలే తూకాలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

ఎస్‌ఎల్‌డీసీ ప్రభుత్వ పరంపై హర్షం


చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపన్యాసకులు, విద్యార్థులు

నారాయణపేట రూరల్, జనవరి 5 : చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలకు సంబంధించి టేక్ ఓవర్ జీఓ రావడం శుభ పరిణామమని ప్రిన్సిపాల్ కె.సత్యభాస్కర్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల సిబ్బంది, విద్యార్థులు ర్యాలీగా వెళ్లి స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రభుత్వ పరం కావడంతో వచ్చే ఏడాది పీజీ కోర్సులు ప్రారంభించే వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు రజక సంఘం బహిరంగ సభ

మరికల్, జనవరి 5 : ధన్వాడ ఉమ్మడి మండలానికి చెందిన రజకులు ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న సంఘం బహిరంగ సభకు తరలిరావాలని జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్థానికంగా శుక్రవారం నిర్వహించిన రజకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులను ఎస్సీలుగా గుర్తించేందుకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సభకు పెద్దసంఖ్యలో తరలి రావాలని కోరారు. సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో డివిజన్ , మండల అధ్యక్షులు బుచ్చన్న, శ్రీనివాసులు, కార్యదర్శి చిన్నబాబు, పట్టణ అధ్యక్షుడు తిమ్మన్న, మోహన్ , రాజు, నర్సిములు తదితరులున్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 5: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ పంచాయతీ ఉద్యోగుల ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈఓ కొమరయ్య,అడ్డాకుల జెడ్పీటీసీ రామన్ గౌడ్, పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, రామకృష్ణారెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ భాస్కర్, తదితరులు

పూలే, అంబేద్కర్ ఆశయసాధనే దేశానికి రక్ష

- జాతర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు ఖలీల్
- ప్రచారజాతకు స్వాగతం పలికిన ఆయా సంఘాల నేతలు

పాలమూరు, జనవరి 5: భారతదేశంలో జ్యోతిరావుపూలే, డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధనతోనే దేశానికి రక్షణ ఉంటుందని పూలే, అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్,ఉపాధ్యక్షుడు ఎస్.యం ఖలీల్ అన్నారు. బహుజన మేధావుల ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర వ్యాపితంగా చేపట్టిన ప్రచారజాత శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ప్రచారజాతకు సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ, యంఆర్‌జేఏసీ రాష్ట్ర కన్వీనర్ హనీఫ్ అహ్మద్, టీఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విజయ్‌కుమార్, యంసీపీఐ కార్యదర్శి పడమటి చిన్న, వీఆర్‌ఓల సంఘం కార్యదర్శి ఎన్.గోవిందు, జి.గట్టనన్న, ఇన్సాఫ్ అధ్యక్షులు అబ్దుల్ జబ్బార్, డీబీఎస్‌యూ కార్యదర్శి ఆనంద్, టీసీపీఎం నాయకులు మల్లేష్ తదిత రులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లుతున్న దశలో అంబేద్కర్, పూలే లాంటి మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లటం ద్వారా ఫాసిజాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. దేశవ్యాపితంగా మైనారిటీలు, దళితులపై దాడులు అధికం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకుంటున్న దళితులపై దాడిచేసి ఒకరి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణలో దళితులకు మూడెకరాలభూమిని ఇస్తామని టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చే హామీ నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో ప్రచార జాతలో జి.సుధాకట్, ప్రభంజన్ దాస్, రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కిరాణ వ్యాపారిని బెదిరించిన వ్యక్తిపై కేసు

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి5: కిరాణ వ్యాపారిని బెదిరించిన వ్యక్తిపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు. పోలీసుల వివరాల ప్రకారం వీరన్నపేట కొత్తరైల్వేగేటు వద్ద అబ్దుల్ హకీం తవక్కల్ కిరాణం దుకాణానికి మహ్మద్‌ఖాజా వెళ్లి రూ.10 నోటు ఇచ్చి ఆల్‌బుకర్ ప్యాకెట్ అడిగాడు. నోటు చిరిగి ఉండటంతో చెల్లదని మరోనోటు ఇవ్వాలని కిరాణవ్యాపారి సూచించాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఖాజా గుడ్లట్రేని కిందకు తోసి నోటు చెల్లదంటే చంపుతానని బెదిరించడంతో బాధితుడు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదుచేశాడు. ఈ మేరకు కారుడ్రైవర్ ఖాజాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'వీఆర్ఏలకు ఇసుక డ్యూటీలు రద్దు చేయాలి'

పాలమూరు, జనవరి 5: గ్రామ రెవెన్యూ సహాయకు (వీఆర్ఏ)లకు ఇసుక డ్యూటీలు రద్దు చేయాలని, కామారెడ్డిజిల్లా పిట్లం మండలంలోని కారెగాంలో ఇసుకాసురుల చేతిలో మరణించిన వీఆర్ఏ కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.సాయయ్య, ఎన్.గోవిందు, గౌరవ అధ్యక్షుడు ఎస్.యం ఖలీల్, కార్యదర్శి కె.రామచంద్రయ్య, టీఎఫ్‌టీయూ అధ్యక్షులు పి.విజయ్‌కుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కారెగాంలో అందరు చూస్తుండగానే వీఆర్ఏను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేయించారన్నారు. ఇసుకను అడ్డుకున్న వీఆర్ఏలపై దాడులు, హత్యలు జరిగినప్పటికీ రక్షణ కరువైం దన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డ్యూటీలు చేయలేని వీఆర్ఎలకు ఇసుక డ్యూటీలనుంచి మినహాయించాలన్నారు.

'ఫైర్ సెల్‌ను ఏర్పాటు చేయాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 5: వేసవి కాలం సమీపిస్తోందని, అడవులలో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా ఫైర్ సెల్‌ను ఏర్పాటు చేసుకోవాలని అటవిశాఖ సంరక్షణ అధికారి పీకే. జా ఆదేశించారు. శుక్రవారం ఆయన అన్ని జిల్లాల అటవి శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఫైర్‌సెల్, హరితహారం ల్యాండ్ రికార్డులు, క్యాంస స్కీమ్ తదితర అంశాలపై సమీక్షించారు. వచ్చే సంవత్సరం హరితహారంలో టేకు మొక్కలకు ప్రాధాన్యం కల్పించాలని అందు కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఎఫ్ఓ గంగారెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, శేఖర్, మయూర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

'ముస్లిం సంక్షేమంపై దృష్టి సారించాలి'

రాజేంద్రనగర్, జనవరి 5: ముస్లిం సంక్షేమంపై పీఎం నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టి సారించి పథకాలు అమలు చేయాలని ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ తలాక్ బిల్లుపై కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తుండడం సరికాదన్నారు. ముస్లిం పర్సన్ లా బోర్డు సూచనలు పాటించి ట్రిపుల్ తలాక్ బిల్లులో కొన్ని సవరణలు చేయాలని ఆయన కోరారు.

నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి

- ఆర్ఎంపీల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎంఅండ్‌హెచ్ఓ రజిని

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి5: జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీలు నిబంధనల మేరకు పని చేయాలని, పరిధి దాటి వైద్యం అందిస్తే మాత్రం ఊరుకునేది లేదని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ రజిని హెచ్చరించారు. శుక్రవారం ఆర్ఎంపీల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలందిస్తున్న ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వ ఆస్పత్రులకు రెఫర్ చేయాలన్నారు. సర్జరీలు చేయడం, స్పెషాలిటీకి సంబంధించిన వైద్యం అందించడం, అవగాహన లేకపోయినా కాన్పులు చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ క్లీనిక్ బోర్డులపై డాక్టర్ అనే పదం ఉండరాదని, అలాంటి పేరు పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఆర్ఎంపీ, పీఎంపీలపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్ని పలువురు ఆర్ఎంపీలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, కెమిస్ట్, డ్రగ్గిస్ జిల్లా అద్యక్షుడు పుల్లా శ్రీనివాసులు, డాక్టర్ సందీప్, సాయికుమార్, ఆర్ఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఆర్ఎంపీలు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మహబూబ్‌నగర్ విద్యా విభాగం, జనవరి 5: పట్టణంలోని భగీరథకాలనీలో గల లక్ష్మి అపార్ట్‌మెంట్‌లో శ్రీకాంత్ స్వామి స్వగృహంలో అయ్యప్ప పడి పూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పడిపూజను చింటు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్పలు పాల్గొని గీతాలను ఆలపించారు. అనంతరం ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి పిలుపు మేరకు అయ్యప్పలకు మోదుగా కుల్లో భోజనం నిర్వహించారు. అంతకుముందు 18వ సారి శబరిమల యాత్ర చేస్తున్న ప్రదీప్‌స్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రమేష్, ప్రశాంత్ స్వామి, అయ్యప్పలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పడి పూజ చేస్తున్న గురుస్వామి

'పేదల భూములు లాక్కోవడం అన్యాయం'

పాలమూరు, జనవరి 5 : గత ప్రభుత్వం ఇచ్చిన భూములను గొల్లబండ తండాలో గిరిజనుల నుంచి ప్రభుత్వం లాక్కోవడం అన్యాయమని టీ-మాస్ జిల్లా కన్వీనర్ బి.చంద్రకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సర్వేలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లబండ తండాలో టీ-మాస్ బృందం పర్యటించిందన్నారు. పర్యటనలో అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. తిరుమలయ్య,ఆదివిష్ణు, సీతమ్మ, మంజుల, భాస్కర్,నరేందర్, రవి, గుమ్మిబాయి, బృం దం సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

నేడు డైరీ ఆవిష్కరణ

పాలమూరు, జనవరి 5: విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (వీఏఓఏటీ) డైరీ-2018ని శనివారం హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ కళాభవన్ వీఎస్‌టీ భవన్ లో ఆవిష్కరిస్తున్నట్లు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వి.శ్రీకాంత్ , కార్యదర్శి యం.డి సాల్మన్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ జెన్ కో అండ్ ట్రాన్స్‌కో సీయండీ డి.ప్రభాకర్‌రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీయండీ జి.రఘుమారెడ్డి,సి.శ్రీనివాసరావు,బి.వెంకటేశ్వరరావు, లలిత్ కుమార్, అంజయ్య, ఎన్ .అశోక్ హాజరవుతారని తెలిపారు.

రేపు క్యాలెండర్ ఆవిష్కరణ

రవీంద్రనగర్,(పాలమూరు), జనవరి 5: పట్టణంలోని రవీంద్రనగర్‌లోని వెండిపోచమ్మ దేవాలయంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు కె.శ్రావణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే హాజరుకానున్నట్లు తెలిపారు.

పీయూలో వివేకానంద జయంతి వారోత్సవాలు ప్రారంభం

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 5: స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలను శుక్రవారం పీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12న స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని వారోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు బాలకృష్ణయ్య వర్ధంతి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ మార్పు బాలకృష్ణయ్య ఐదో వర్ధంతిని ఈ నెల 7న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టీఎన్ జీఓఎస్ భవన్ లో నిర్వహించనున్నట్లు టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సభకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు.

' సస్పెన్షన్ చేయడం సరికాదు'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: నవాబ్‌పేట మండల విద్యాశాఖ అధికారి అనంతప్పను సస్పెన్షన్ చేయడం సరికాదని , వెంటనే రద్దు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ.సుదర్శన్ , బీసీటీయూ జిల్లా అధ్యక్షుడు యం.రాములు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరోపణ వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, ఎలాంటి విచారణ లేకుండా సస్పెండ్ చేయడం సరియైనది కాదన్నారు.

నేటి నుంచి ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్

పాలమూరు, జనవరి 5: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐఎఫ్‌డబ్ల్యూజే)జాతీయ కౌన్సిల్ సమావేశం జనవరి 6, 7, 8తేదీల్లో పాట్నా(బీహార్‌రాష్ట్రం)లో జరుగుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి విజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నుంచి పదిమంది ప్రతినిధులు శుక్రవారం బయలుదేరి వెళ్లినట్లు పేర్కొన్నారు.

కుర్వ యాదవులను ఆదుకుంటాం

దేవరకద్ర, జనవరి 5: కుర్వ యాదవులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీపీ ఈవీ గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొర్రెల కాపర్లకు ప్రభుత్వం నుంచి మంజూరైన గొర్రెలను అందజేశారు. మండలానికి 36 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జట్టి నర్సింహారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కొండ శ్రీనివాస్‌రెడ్డి, కుర్వ శ్రీను, దొబ్బలి ఆంజనేయులు పాల్గొన్నారు.

నీడ కోసం నిరీక్షణ

- భూత్పూర్‌లో అవస్థలు ఎదుర్కొంటున్న ప్రయాణికులు
- చౌరస్తా మొత్తం ఆక్రమించిన ఫుట్‌పాత్ వ్యాపారస్తులు

భూత్పూర్, జనవరి 5: పదేళ్ల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా భూత్పూర్ చౌరస్తాను విశాలంగా విస్తరించారు. కానీ ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ బస్టాండ్‌లు నిర్మించకపోవడంతో ప్రయాణికులు నిలువ నీడకోసం నిరీక్షించకతప్పడంలేదు. మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారిని కలుపుకొని శ్రీశైలం, హైదరాబాద్, రాయిచూర్, కర్నూల్, బెంగళూరులను కలిపే ప్రధాన రహదారి ఇది. అయితే ఈ చౌరస్తా గుండా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. సుదూర ప్రాంతాలకు వెళ్లే చాలా మంది ప్రయాణికులు నిత్యం చౌరస్తా దగ్గర ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల కోసం వేచి చూస్తుంటారు. అయితే వీరు వేచి ఉండేందుకు కనీసం షెడ్డులు లేకపోవడంతో ఎండలోనే ఉండాల్సిన పరిస్థితి. అయితే అధికారులు మర్చిపోయారా..? లేక నిర్లక్ష్యంతో వదిలేశారా సందేహాన్ని ప్రజల్లో వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు గడుస్తున్నా చౌరస్తాలో నీడ కరువేనని ఎండాకాలం, వానాకాలంలో కనీసం నిల్చోడానికి కూడా వీలు కల్పించకోవడంపై ప్రయాణికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


ఎండలో వాహనాల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

బ్రిడ్జే దిక్కు...

చౌరస్తాలో ఉన్న హైవే బ్రిడ్జి ప్రయాణికులకు ఎండాకాలం, వానకాలంలో తలదాచుకునేందుకు హైవే వంతెనే దిక్కుగా ఉంది. వాహనాల రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు అక్కడ కూడా నిలబడలేని పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు...

ఓ వైపు బస్టాప్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జనానికి మరుగురదొడ్ల లేమి మరో సమస్యగా మారింది.

చౌరస్తాలో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో బ్రిడ్జి చుట్టుపక్కల ప్రాంతాల్లో బహిరంగ మల మూత్ర విసర్జనలు చేయడంతో భరించరాని దుర్గంధం ఏర్పడుతుందని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో జాతీయ రహదారుల నిర్వహణ అధికారులు, జిల్లాస్థాయి అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బస్టాప్‌లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంటుందని సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాధికారులు స్వచ్ఛభారత్ పై విస్తృత ప్రచారాలు చేస్తున్నారు. కానీ చౌరస్తా వద్ద బహిరంగ మలమూత్ర విసర్జనను నియంత్రించాలి. ఇప్పటికైనా స్పందించాలి.

- బోరింగ్ నర్సింహులు



బస్టాండ్ ఏర్పాటు చేయాలి

ప్రయాణికులకు చౌరస్తాలో నిలువ నీడ కోసం బస్టాండ్ ఏర్పాటు చేస్తే వానాకాలం, ఎండాకాలంలో ఇబ్బందులుండవు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రయాణికులకు సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలి.

- గూటం శ్రీను

దేవరకద్ర మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీఓ	8008901053
తహసీల్దార్	9000101478
ఎంఈఓ	9441269437
వ్యవసాయాధికారి	7288894319
ఏపీఎంఓ	8790990523
ఏపీఓ	70955043111
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	7995660195
ఎస్సై	9440904769
రైల్వేస్టేషన్	08504-280243
పోలీస్టేషన్	08504 -280233

సినిమా గైడ్



రాఘవేంద్ర : ఎంసీఏ

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

దేవరకద్ర, జనవరి 5: ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎంపీపీ ఈవీ గోపాల్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీపీ ఈవీ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మార్కెట్ చైర్మన్ జట్టి నర్సింహారెడ్డి, తహసీల్దార్ చిన్నకిష్టన్న, టీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రంగయ్యగౌడ్ ఉన్నారు.

బీటీ రోడ్డు మంజూరు

భూత్పూర్, జనవరి 5: మండలంలోని శేర్‌పల్లి నుంచి హన్నాపూర్ వరకు రూ. 2.40 కోట్ల ఖర్చుతో బీటీరోడ్డు మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి చిత్ర పటాలకు గ్రామస్థులు పాలాభిషేకం నిర్వహించారు. జడ్పీటీసీ చంద్రమౌళి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. నాయకులు బస్వరాజ్ గౌడ్, నారాయణగౌడ్, ఎంపీటీసీ రమేష్‌చందర్, నర్సింహులుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాములు, గోప్లాపురం సత్యనారాయణ, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తీరిన లో ఓల్టేజీ సమస్య

అడ్డాకుల, జనవరి 5: 10 సంవత్సరాలుగా లో ఓల్టేజీ సమస్యతో బాధ పడుతున్న రైతులకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. మండల కేంద్రం శివారులో 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను రైతుల కోరిక మేరకు శుక్రవారం ఏర్పాటు చేశారు. దీంతో రైతులంతా ఆనం దం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. రైతు, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా రైతులకు సరిపడ కేపాసిటి గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినా ఎవరు పట్టించుకోలేదని నేడు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి కారణమైన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు వ్యవసాధికారులకు రైతులంతా రుణపడి ఉంటారని అన్నారు. రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే గ్రామాభివృద్ధి


అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు

భూత్పూర్, జనవరి 5: అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని హస్నాపూర్‌లో ఎంవీఎస్ డిగ్రీకళాశాల నాలుగవ యూనిట్ శీతాకాలం ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మూడవ రోజు వాలంటీర్లు ఇంటింట తిరుగుతూ అక్షరాస్యతపై సర్వే నిర్వహించారు. ప్రతి ఒక్కరు అక్షరాస్యులై ఉండాలని దాని కోసం ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని అవగాహన కల్పించారు. పిల్లలందరు బడికి వెళ్లే విధంగా తల్లి దండ్రులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఎల్. మహేష్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిని, సర్పంచ్ కొండయ్య, వాలంటీర్లు జగపతి బాబు, నటరాజు, అమృత్ వర్ధన్ పాల్గొన్నారు.

స్థానికంగా విత్తనోత్పత్తి రైతులకు శ్రేయస్కరం

- ఏఓ శ్రీనివాసులు

అడ్డాకుల, జనవరి 5: రైతులు స్థానికంగానే విత్తనోత్పత్తి చేసుకుంటే అధిక దిగుబడి సాధ్యమవుతుందని అడ్డాకుల వ్యవసాయాధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్నె, కన్మనూర్ గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో విత్తనోత్పత్తి వాటి వల్ల ప్రయోజనాలు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతులతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయి విత్తనోత్పత్తి, వరి సాగులో యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారితో పాటు ఏఈఓలు జయశంకర్, ప్రవీన్ కుమార్, సర్పంచ్ లు శాంతమ్మ, అగ్గి రాములు, రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

13న వాలీబాల్ పోటీలు

దేవరకద్ర, జనవరి 5: మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో ఈనెల 13న స్వామి వివేకానంద జయంతిని పుస్కరించుకొని వాలీబాల్ పోటీలను యువభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్‌కు తరలిన క్రైస్తవులు

చిన్నచింతకుంట, జనవరి 5: హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించే క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనకు ఉమ్మడిజిల్లాల నుంచి వందల వాహనాలు బయలుదేరినట్లు ఉమ్మడి జిల్లా దళిత క్రిస్టియన్ అధ్యక్షుడు జీజీపౌలు శుక్రవారం తెలిపారు. మండలం నుంచి దాదాపు 50 వాహనాల్లో వెళ్లనట్లు పేర్కొన్నారు. దేశంలోని ప్రజలు సుఖశాంతులో ఐక్యమత్యంగా ఉండాలన్నదే ఈ ప్రార్థనల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి

- సీసీకుంట ఆంధ్రా బ్యాంకు మేనేజర్

చిన్నచింతకుంట, జనవరి 5: మండలంలోని ఆంధ్రా బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న మహిళా స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించాలని బ్రాంచ్ మేనేజర్ కిషోర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక గ్రూప్‌ల వారిగా సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెగ్యూలర్‌గా చెల్లించిన రుణాలను వడ్డీ వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఏపీఎం తిరుపతిరెడ్డి, కృష్ణవేణి, రాజు, కుర్మన్న, పురుషోత్తం పాల్గొన్నారు.

టీమాస్ కరపత్రం విడుదల

అడ్డాకుల, జనవరి 5: తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టనున్న పల్లెబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం డ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. టీమాస్ జిల్లా నాయకులు గడియాల మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలోని ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడానికి చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చంద్రం, దేవన్న, యాకోబు, ఆనందం, ఎరుకలి సాయన్న పాల్గొన్నారు.

'సబ్సిడీ ట్రాక్టర్ కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి'

భూత్పూర్, జనవరి 5: 2017- 18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేవరకద్ర నియోజకవర్గంలో ఉన్న రైతులు వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై ట్రాక్టర్ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ యశ్వంత్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన రైతులు తమ పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డు, ధ్రువీకరణపత్రాలతో 10వ తేదీలోగా స్థానిక వ్యవసాయ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మరికల్, జనవరి 5 : మండలంలోని అప్పంపల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను సర్పంచX కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి సహకారంతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, భూనేడ్ వెంకట్‌రెడ్డి, అనంతX రెడ్డి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సాఫీగా మండల సమావేశం

నారాయణపేట రూరల్, జనవరి 5 : పేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ దానపోళ్ల మణెమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం సాఫీగా కొనసాగింది. ఈ సందర్భంగా కొల్లంపల్లి ఎంపీటీసీ బస్వరాజ్ మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గొర్రెల పంపిణీ పథకం మండలంలో ఎందుకు నత్తనడకన సాగుతుందని ప్రశ్నించగా, గొర్రెలు లభించకపోవడంతో ఇబ్బందిగా ఉందని, ఇది రెండేళ్ల పథకం కావడంతో ప్రతి ఒక్కరికీ గొర్రెలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పశువైద్యాధికారి శ్రీనివాస్ సమాధానమిచ్చారు. గొర్రెలు దూరపు గ్రామాల నుంచి కొనుగోలు చేస్తుండడంతో కాపర్లు వెళ్లి ఎంపిక చేసుకోవడం ఇబ్బందిగా మారిందని సింగారం ఎంపీటీసీ నగేశ్ సభా దృష్టికి తీసుకువచ్చారు. అమ్మిరెడ్డిపల్లి, పేరపళ్ల గ్రామాల్లో ఉపాధి కూలీలకు డబ్బులు అందలేదని ఆయా సర్పంచ్, ఎంపీటీసీలు స్వప్న, నర్సిములు గౌడ్ పేర్కొన్నారు. వారంలోగా కూలీలకు డబ్బులందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సింగారంలో శ్మశాన వాటిక కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని సర్పంచ్ కొత్తకాపు నాగిరెడ్డి కోరారు. మండలంలో 98శాతం భూరికార్డుల సర్వే పూర్తయిందని తహసీల్దార్ పార్థసారథి తెలిపారు. వివరాలను పంచాయతీల్లో అతికించామని, గ్రామస్థులు సరిచూసుకోవాలన్నారు. ఎంపీడీఓ వెంకటయ్య మాట్లాడుతూ మండలంలో 8,302 మరుగుదొడ్లకు మంజూరీ లభించిందన్నారు. రెండో విడతలో అప్పక్‌పల్లి, జలాల్‌పూర్ గ్రామాలకు గాను కలెక్టర్ ప్రత్యేక చొరవతో రూ.5లక్షలు మరుగుదొడ్ల కోసం కేటాయించారన్నారు. త్వరితగతిన మరుగుదొడ్లను పూర్తిచేసేలా పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వ్యవసాయ శాఖ వివరాలను ఏఓ మున్నా చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణగౌడ్, సభ్యులు కావలి రమేశ్, రామునాయక్, తిప్పమ్మ, సరళ, అంజలి, కొండప్ప, జానమ్మ, రేణుక, జమునాబాయి, వివిధ అధికారులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న వ్యవసాయ శాఖ ఏఓ మున్నా

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యఅధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాXస్కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యఅధికారి	9966699774

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

» జేసీ కృష్ణాదిత్య, డీఈఓ సోమిరెడ్డి

మరికల్, జనవరి 5 : విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఇనX చార్జి జేసీ కృష్ణాదిత్య, డీఈఓ సోమిరెడ్డిలు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం వారు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు నేర్చుకున్న పాఠాలపై సబ్జెక్టుల వారిగా ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న సమయంలో శ్రద్ధగా విని అర్థం చేసుకుంటే పరీక్షల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని, లేదంటే భవిష్యతX లో నష్టపోతారని హెచ్చరించారు. ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా మీ భవిష్యతX ను గుర్తించి చక్కగా చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. వీరి వెంట ఎంఈఓ మధుసూదనX రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ కృష్ణాదిత్య, డీఈఓ సోమిరెడ్డి

అంగరంగ వైభవంగా కాశీ విశ్వనాథుడి కల్యాణోత్సవం


కాశీ విశ్వనాథుడికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధన్వాడ, జనవరి 5 : స్థానిక సూగుర్‌పల్లి శివాలయం వద్ద శుక్రవారం అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథుడి కల్యాణోత్సవాన్ని వడ్డెమానX ప్రభూలింగంస్వామి సారథ్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ శాంతిని కోరుతూ వల్కెంఆనంద్ తిరుపతమ్మ, సురేందర్‌గౌడ్ రాజేశ్వరి, చాకలిబాబు అరుణ దంపతులు యజ్ఞం చేశారు. అనంతరం అయ్యప్ప, శివస్వాముల మంత్రోశ్చారణల మధ్య కల్యాణం నిర్వహించి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో కిష్టాపూర్ ఉపసర్పంచX చిట్టెం దామోదర్‌రెడ్డి, గురుస్వాములు గోవర్ధనX గౌడ్, వల్కెంనరేష్, అశోక్, అచ్చుబాబు, కరుణాకర్, చంటి, నరేందర్‌గౌడ్, వెంకటయ్య, అంబర్‌నాథ్‌సింగ్, వెంకటేష్ తదితరులున్నారు.

బడుగు బలహీన వర్గాల కోసం పని చేస్తాం : టీమాస్

నారాయణపేట, జనవరి 5 : తెలంగాణలో బడుగు బలహీన వర్గాల కోసమే సామాజిక ప్రజా సంఘాల వేదిక టీమాస్ ఫోరం పని చేస్తుందని జిల్లా చైర్మనX జలజం సత్యనారాయణ, సాగర్‌లు అన్నారు. స్థానిక పోలెపల్లి ఫంక్షనX హాల్‌లో మనోహర్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రాన్ని దొరల పాలన నుంచి విముక్తి చేయాలని, అందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమై బహుజనుల నుంచి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన లేదన్నారు. గొర్రెలు, చేపలు, చీరలు అవసరం లేదని, అధికారం కోసం కదలాలన్నారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు గులాంగౌస్, ఎ.రాములు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, గోపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బల్‌రాం, బాలప్ప, కాశప్ప, సాయిబాబా, ప్రభాకర్, రాంనాయక్, నగేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీమాస్ జిల్లా చైర్మనX జలజం సత్యనారాయణ

సంక్షిప్త వార్తలు

తరలివెళ్లిన అన్నదాతలు

ధన్వాడ, జనవరి 5 : మండలంలోని హనుమానX పల్లి గ్రామానికి చెందిన 40మంది రైతులు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్ సారథ్యంలో తాండూర్ మండలంలోని జీనుగుర్తికి ఒక్కరోజు శిక్షణ కోసం తరలివెళ్లారు. వెళ్లినవారిలో ఏఈఓ వెన్నెల, ఎంపీటీసీ నాగిరెడ్డి, మల్లప్ప, ఎండీ సయ్యద్, నాగప్ప, వెంకటయ్య, రమేష్, అంజనేయులు, శంకర్‌నాయక్, బాలునాయక్ తదితరులున్నారు.

'కందుల డబ్బులు చెల్లించాలి'

ధన్వాడ, జనవరి 5 : కందులు విక్రయించి నెల రోజులవుతున్నా ఇంతవరకు డబ్బులు రాలేదని, వెంటనే చెల్లించాలని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజనX రెడ్డితో ఆయన కార్యాలయంలో వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై నాఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, రామాంజనేయులు, అశోక్‌రెడ్డి, బాలయ్యగౌడ్, రాంరెడ్డి, వెంకట్రాములు, జయపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా రవీంద్రనాథ్

ధన్వాడ, జనవరి 5 : రాష్ట్ర సచివాలయం నుంచి వచ్చిన ఎంకే రవీంద్రనాథ్ శుక్రవారం మధ్యాహ్నం ధన్వాడ తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. గతనెల 30న ధన్వాడను సందర్శించిన కలెక్టర్ రొనల్డ్‌రోస్ జనవరి 5 లోపు తహసీల్దార్ పోస్టును భర్తీ చేస్తామని ఇచ్చినహామీని నిలబెట్టుకున్నారు. తహసీల్దార్ పోస్టును భర్తీ చేయడంపై కాంగ్రెస్, బీజేపీ నేతలు నరహరి, వెంకటేష్‌గౌడ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్, సబ్‌కలెక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

'కాంగ్రెస్ ఆందోళనతోనే పోస్టు భర్తీ'

ధన్వాడ, జనవరి 5 : తహసీల్దార్ పోస్టును కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనల వల్లే భర్తీ చేశారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'నిధులు మంజూరు చేయాలి'

ధన్వాడ, జనవరి 5 : స్థానిక సింగిల్ విండో గోదాం వద్ద ప్లాట్‌ఫాం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఫ్లాట్‌ఫాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విండో అధ్యక్షుడు నిరంజనX రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు సగటున 2వేల క్వింటాళ్ల కందులను కొనుగోలు చేస్తున్నామన్నారు. సమావేశంలో సీఈఓ వెంకట్రాములు, రాగ్యానాయక్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పోస్ట్ ఆఫీస్‌ను మార్చాలి'

ధన్వాడ, జనవరి 5 : మండలంలోని చర్లపల్లి గ్రామానికి పించన్లు పంపిణీ చేసే బాధ్యతను కోయిల్‌కొండ నుంచి ధన్వాడ మండలంలోని కొండాపూర్ పోస్ట్ ఆఫీస్‌కు మార్చాలని సర్పంచX మల్లప్ప యాదవ్, కరుణాకర్‌రెడ్డిలు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు.

'బోయలను ఎస్టీల్లో చేర్చాలి'

ధన్వాడ, జనవరి 5 : సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన బోయ కులస్థులను బీసీ బీ గ్రూప్ నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని మండలంలోని ఎంనోనX పల్లికి చెందిన వాల్మీకి సేవా సమితి నాయకులు బోయ నర్సిములు, తిమ్మయ్య, రమేష్, మహేష్, మ్యాకలి బాలప్పలు శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

క్రైమ్ వార్తలు

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మాగనూర్, జనవరి 5: మహబూబ్‌నగర్ జిల్లా మాగనూరు మండలంలోని వ్రెగడబండకు చెందిన బాల్‌రెడ్డి (45) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ మహబూబ్ సుబాన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు... ఆర్థిక ఇబ్బందులు, సమస్యల కారణంగా బాల్‌రెడ్డి ఉదయం గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది ఉంటాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కత్తెపల్లిలో చెరుకు పంట దగ్ధం

ఆత్మకూర్, జనవరి 5: వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని కత్తెపల్లి గ్రామంలో చెరుకు పంట ప్రమాదవశాత్తు దగ్ధమై లక్షా 50 వేలనష్టం సంభవించింది. గ్రామానికి చెందిన రైతు కే బాషా తన నాలుగు ఎకరాలలో చెరుకు పంట సాగు చేశాడు. శుక్రవారం ప్రమాదవశాత్తు చెరుకు పంటకు నిప్పు అంటడంతో చుట్టు పక్కల రైతులు గమనించి ఆత్మకూర్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గ్రామస్థులు, ఫైర్ సిబ్బంది మంటలు పూర్తిగా అదుపు చేయడంతో నాలుగు ఎకరాల్లో ఒక ఎకరా పంట పూర్తిగా కాలిపోయి రైతుకు రూ.లక్షా 50 వేల నష్టం జరిగింది.

అస్వస్థతకు గురై గురుకుల విద్యార్థి మృతి

ఇటిక్యాల, జనవరి 5: తీవ్రజ్వరంతో బాధపడుతూ అస్వస్థతకు గురై గురుకుల పాఠశాల విద్యార్థి డి.శ్రీనివాస్ (14) మృతి చెందినట్లు ఇటిక్యాల గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన తులసినాయుడు కుమారుడు జి. శ్రీనివాస్ హైదరాబాదులోని బొల్లారం బీసీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు రాగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందగా, శుక్రవారం ఇటిక్యాలకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని కుటుంబాన్ని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం పరామర్శించి ఓదార్చారు.

రైలు కింద పడి యువకుడి మృతి

జడ్చర్ల, జనవరి 5: జడ్చర్ల పట్టణంలోని శ్రీరాఘవేంద్రస్వామి దేవాలయం వెనకభాగంలో రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ తెలిపిన వివరాల మేరకు... శుక్రవారం ఉదయం 4 నుంచి 6గంటల మధ్య రైలు కింద పడి మృతి చెందాడన్నారు. కాగా రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీ కొట్టిఉండవచ్చని, మృతిచెందిన యువకుడు జడ్చర్లకు చెందిన వడ్డెర కులస్థుడుగా అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

మస్కట్‌లో మహబూబ్‌నగర్ వాసి మృతి

భూత్పూర్, జనవరి 5: బతుకుదెరువు నిమిత్తం దేశం కాని దేశం వెళ్లి ఓ భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఎండీ మహిమూద్ (29) మస్కట్ దేశంలో ఈ నెల 3వ తేదీన భవన నిర్మాణ పనులు చేస్తూ మూడవ అంతస్థు పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆ దేశంలో ఉన్న ఆసుపత్రిలో రెండు రోజుల పాటు ఐసీయూలో ఉంచారు. అయితే శుక్రవారం మహిమూద్ మృతి చెందినట్లు అక్కడి నుంచి బంధువులకు సమాచారం తెలియడంతో ఒక్క సారిగా అమిస్తాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే మహిమూద్ 2009 నుంచి మస్కట్‌లో భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. రెండు సంవత్సరాలకు ఓ సారి సొంత గ్రామానికి వచ్చి వెలుతుండేవాడని మృతుని బంధువులు తెలిపారు. మృతునికి భార్య అస్మాన్ బేగం, మూడు సంవత్సరాల కుమారుడు ఎండీ రహమత్ ఉన్నారు.



రోదిస్తున్న కుటుంబీకులు
మృతుడు మహిమూద్ (ఫైల్)

రైస్‌మిల్లుల తనిఖీ

ఉప్పునుంతల, జనవరి 5: స్టేట్ సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ ఎన్ ఫోర్స్‌మెంట్ తనిఖీలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వెల్టూర్ స్టేజీ వద్ద ఉన్న శ్రీనివాస రైస్‌మిల్లును అధికారులు తనిఖీ నిర్వహించి రైస్‌మిల్లులో ఉన్న రికార్డులను, ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేట్ సివిల్ సప్లై ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ బి. రాజేశ్వం మాట్లాడారు. ప్రభుత్వం రైతుల నుంచి వరి ధాన్యాన్ని మద్దతు ధరకు వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా, ఐకేపీ సంఘాల ద్వారా ధ్యాన్యాన్ని కొనుగోలు చేసి సివిల్ సప్లయ్‌కి పంపిణీ చేయాలి. లేక మిల్లర్స్ నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి బియ్యాన్ని సివిల్ సప్లయ్‌కు సరఫరా చేయవలసి ఉంటున్నారు. అలా కొనుగోలు చేయకుండానే మిల్లర్స్ ఎక్కడి నుంచో బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని, వాటిని నిగ్గుతేల్చడం కోసమే ఎన్ ఫోర్స్‌మెంట్ తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఎన్సై లక్ష్మణ్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, వీఆర్వో బాస్కర్ తదితరులు ఉన్నారు.



రైస్‌మిల్లు పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

వంగూరులో...

వంగూరు, జనవరి, 5: నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్లును శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. స్థానికుల నుంచి ఫిర్యాదు రావడంతో మిల్లును తనిఖీ చేయడం జరిగిందని డీఎస్‌పీ మోహన్‌బాబు తెలిపారు. వ్యాపారులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ఎక్స్‌కవేటర్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

నర్వ, జనవరి 5: మహబూబ్‌నగర్ జిల్లా నర్వ మండలంలోని లంకాల గ్రామానికి మంజూరైన మిషన్ భగీరథ పథకం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం పనులకు వచ్చిన ఎక్స్‌కవేటర్‌ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్లు గ్రామస్థులు తెలిపారు. గురువారం యువకులు కొంతమంది ఈ స్థలంలో కమ్యూనిటీ నిర్మాణం కోసం అనుమతులు ఉన్నాయని, మీరు ఎందుకు పూజలు చేసి పనులు ప్రారంభిస్తున్నారని అడ్డుకోవడంతో దళిత పెద్ద మనుషులు, యువకుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగిన విషయం తెలిసిందే. కాంట్రాక్టర్ గొడవల మధ్య పనులు చేయలేమని చెబుతూ ఎక్స్‌కవేటర్‌ని ఆ ప్రాంతం నుంచి వంద మీటర్ల దూరం లో తరలించాడు. అయితే అదేరోజు రాత్రి ఎక్స్‌కవేటర్‌కి నిప్పు అంటుకోవడంతో సర్పంచ్ స్పందించి గ్రామస్థుల సహాయంతో నిప్పు ఆర్పేయత్నం చేశాడు. శుక్రవారం ఉదయం సీఐ వెంకటేశ్వర్లు, నర్వ ఏఎస్ఐ ఖాజా మోహినుద్దీన్ లు సంఘటన స్థలానికి చేరుకొని ఎక్స్‌కవేటర్ వద్దకు విచారణ చేసినట్లు తెలిపింది. శుక్రవారం హిటాచీ యజమాని బోయ రవికుమార్ ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నల్గురు ఎస్సీ యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఖాజా మసియోద్దీన్ తెలిపారు.

పత్తి తూకాల్లో మోసం


- వ్యాపారిపై ఆందోళనకు దిగిన రైతులు

వంగూరు, జనవరి, 5: వ్యాపారి పత్తి తూకాల్లో మోసం చేసి రైతులను దగా చేసిన వైనం శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండల పరిధిలోని చౌదరిపల్లిలో వెలుగు చూసింది. స్థానిక వ్యాపారి బాల్‌రెడ్డి మహారాష్ట్రకు చెందిన కూలీలతో రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నాడు. 64 క్వింటాళ్లతో పత్తిని నింపి లారీని లోడు చేశారు. 30 బస్తాల పత్తి 10 క్వింటాళ్లు కావల్సిఉండగా, 6 క్వింటాళ్ల మాత్రమే ఉండడంతో రైతుకు అనుమానం వచ్చింది. తూకంలో మోసం ఉందని గ్రహించిన రైతులు వ్యాపారిపై ఆందోళనకు దిగారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు గ్రామానికి చేరుకొని పత్తి లారీని తీసుకొని తాండ్ర వేబిడ్జి వద్ద లారీని తూకం చేయగా 26 క్వింటాళ్ల తేడా వచ్చింది. క్వింటాలుకు 15 కిలోల చొప్పున మోసం జరిగినట్లు తెలుస్తున్నది. మోసం చేసిన పత్తి వ్యాపారిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు వెంకటయ్య, సోమయ్య, ఆంజనేయులు, మల్లేష్‌లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పత్తి లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వనపర్తిలో మళ్లీ దొంగతనం

● నాలుగు ఇళ్లలో 28 తులాల బంగారం.. రూ.65వేలు ఎత్తుకెళ్లిన దొంగలు

వనపర్తి క్రైం, జనవరి 5: వనపర్తి జిల్లా కేంద్రం దొంగలకు అడ్డాగా మారింది. గత వారం రోజుల క్రితమే పట్టణం సమీపంలోని లక్ష్మీనరసింహ్మ కాలనీలో దొంగలు పడి మూడు ఇళ్లలో 8 తులాల బంగారం, వేల రూపాయల చోరీ జరిగిన విషయం తెలిసిందే. మళ్లీ శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలోని రాంనగర్ కాలనీలో తాళాలు వేసిన నాలుగు ఇళ్లలో చోరబడి 28 తులాల బంగారం, 65 వేల నగదును దోచుకెళ్లారు. పోలీసుల వివరాల మేరకు... రాంనగర్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చెన్నయ్య పని నిమిత్తం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లాడు. తాళం వేసిన ఇంటిని గమనించిన దొంగలు శుక్రవారం తెల్లవారు జామున బీరువాలో ఉన్న 13 తులాల బంగారం, 65వేల నగదును ఎత్తుకెళ్లారు. చుట్టు పక్కల వారుచూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. అదే విధంగా బ్రహ్మంగారి వీధిలో నివాసం ఉంటున్న బంగారు తయారీ వ్యాపారి ప్రవీణ్ గురువారం సాయంత్రం పని నిమిత్తం ఇంటికి తాళం వేసి పక్క ఊరికి వెళ్లాడు. ఇంటి తాళం, బీరువానుపగులగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారును ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. పక్కనే మరో రెండు ఇళ్లల్లో తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న చిన్నచిన్న వస్తువులను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇళ్లను సీఐ వెంకటేశ్వర్లు క్లూస్ టీంతో పరిశీలించారు. జరిగిన సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.



కానిస్టేబుల్ ఇంట్లో బీరువా పగుల గొట్టి బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు

సబ్సిడీ గొర్రెల పట్టివేత

మానవపాడు, జనవరి 5: తెలంగాణ ప్రభుత్వం పంపిణీచేసిన సబ్సిడీ గొర్రెలు పట్టుబడ్డాయి. జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని జల్లాపూర్ స్టేజి సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం భువనగిరి, తిరుమలగిరి తదితర ప్రాంతాల నుంచి అనంతపురం వైపు నాలుగు వాహనాల్లో తరలిస్తున్న సుమారు 472 గొర్రెలు పట్టుబడ్డాయి. అయితే అందులో సబ్సిడీ గొర్రెలు ఉండడంతో పోలీస్‌స్టేషన్ కు తరలించారు. పశువైద్యాధికారులు నాలుగు వాహనాలను తనిఖీ చేయగా.. అందులో 315 సబ్సీ గొర్రెలే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే సబ్సిడీ గొర్రెలకు వేసిన ట్యాగ్‌లు దుండగులు తొలగించినట్లు తెలిపారు. తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



పట్టుబడిన గొర్రెలను పరిశీలిస్తున్న పశువైద్యాధికారులు

మద్దూరులో 60 గొర్రెలు...

మద్దూర్, జనవరి 5: ప్రభుత్వం గొల్ల కురుమలకు 75శాతం సబ్సిడీపై అందించిన 60 గొర్రెలను లబ్దిదారులు శుక్రవారం విక్రయానికి తరలిస్తుండడాన్ని గమనించిన మద్దూర్ పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు. మండలంలోని భూనీడ్‌గ్రామానికి చెందిన వెంకటప్ప, సాయిలు,బాలప్పలు తమకు ప్రభుత్వమందించిన సబ్సిడీ గొర్రెలను చెవి పోగులు కత్తరించి కర్నాటక రాష్ట్రంలోని గుర్మిట్కాల్‌కు తరలిస్తున్నారని సమాచారమందడంతో వీటిని అడ్డగించి పోలీస్‌స్టేషన్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయాన్ని మండల పశువైద్యాధికారి రాఘవేందర్‌గౌడ్‌కు సమాచారమందించారు. వీటిని పరిశీలించిన పశువైద్యాధికారి సబ్సిడీ గొర్రెలని నిర్ధారించారు. ఈ సంఘటన పై సంబంధికులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

మక్తల్ రూరల్, జనవరి 5: సంగంబండ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను అర్ధరాత్రి రెండు గంటలకు పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... మక్తల్ గ్రామస్తులైన శాంతిరెడ్డి, రవీందర్‌రెడ్డిలకు చెందిన రెండు ట్రాక్టర్లు అనుమతి లేకుండా సంగంబండ వాగు నుంచి ఇసుకను నింపుకుని మక్తల్‌కు వస్తుండగా, అర్ధరాత్రి పెట్రోలింగ్‌కు తిరుగుతుండా మక్తల్ సమీపంలో ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లామనిఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి, తదుపరి చర్యల కోసం తహసీల్దార్ ఓంప్రకాష్‌కు అప్పగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లుతో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్లాక్‌లిస్టులో.. బియ్యం దొంగలు

▸▸ వరుస కథనాలతో 'ఆంధ్రజ్యోతి' సంచలనం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నాగర్‌కర్నూలు, ఆంధ్రజ్యోతి : పకడ్బందీ వ్యూహంతో రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ కొరడా ఝులిపిస్తుండడంతో బియ్యం దొంగలు బెంబేలెత్తుతున్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో కొందరు స్టేజ్-1, స్టేజ్-2 కాంట్రాక్టర్లు స్టాక్ పాయింట్ల ఇన్‌చార్జీలతో కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని దారి మళ్లిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై గతేడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలు అందించింది. రేషన్ బియ్యం దారి మళ్లుతున్న వైనాన్ని బట్టబయలు చేసింది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు కొల్లాపూర్ మండలం సింగపట్నం, కల్వకుర్తిలోని రైస్ మిల్లులపై దాడులు చేసి పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కల్వకుర్తి కేంద్రంగా రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కర్ణాటకలోని బ్రూవరీస్ కంపెనీలకు అక్రమంగా తరలిస్తున్నట్లు కేసు నమోదైంది. అయినా సంబంధిత రైస్‌మిల్లు యజమానికి ఉద్దేశపూర్వక మినహాయింపులు ఇచ్చి జరిమానాతో సరిపెట్టడమే కాకుండా, తిరిగి అతనికే వేరే జిల్లాలనుంచి లెవీ మిల్లింగ్‌కు ధాన్యం కేటాయించడం కూడా వివాదాస్పదమైన విషయం తెలిసిందే.

స్టాక్ పాయింట్లపై మిల్లర్ల గుత్తాధిపత్యం

జిల్లాలో ఏడు స్టాక్ పాయింట్లుండగా వాటిపై అధికారుల కంటే బినామీల పేరిట స్టేజ్-1, స్టేజ్-2 కాంట్రాక్టర్లుగా కొనసాగుతున్న వారి గుత్తాధిపత్యమే అధికమైందనే విషయంలో వాస్తవం లేకపోలేదు. అచ్చంపేట, కల్వకుర్తి, పెద్దకొత్తపల్లి తెలకపల్లి స్టేజ్-2 కాంట్రాక్టులు దక్కించుకోవడానికి నాలుగు నుంచి 14 లక్షల దాకా గుడ్‌విల్ ఇచ్చారంటే, జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఊహించవచ్చు. వేర్వేరు చోట్ల స్టేజ్-1, స్టేజ్-2 కాంట్రాక్టులు పొందిన ఆయా లారీల నెంబర్ల ఆధారంగానే రేషన్ సరుకులను సరఫరా చేస్తామని కుదుర్చుకున్న అగ్రిమెంట్లకు భిన్నంగా వేరే లారీలను వినియోగించిన వారిపై చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల పరోక్ష సహకారం కూడా ఉన్నట్లు విమర్శ లు వినిపించాయి. 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురితమయ్యాక నవంబర్ ఏడు నుంచి తొమ్మిది వరకు రెండురోజుల వ్య వధిలో 460 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. బియ్యాన్ని పక్కదారి పట్టించే విషయంలో జీపీఎస్ వ్యవస్థను కూడా అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకోవడం గమనార్హం.

మిల్లులపై మెరుపు దాడులు

'ఆంధ్రజ్యోతి' వరుస కథనాల ప్రచురణ తర్వాత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ జిల్లాలో గోప్యంగా విచారణ జరిపించారు. రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారులను రంగంలోకి దించి స్టాక్ పాయింట్లు, స్టేజ్-1, స్టేజ్-2 కాంట్రాక్టర్ల ద్వారా రేషన్ బియ్యం దారి మళ్లుతు న్న వైనంపై దర్యాప్తు చేసి నివేదికను అందజేయడంతో జిల్లాలోని రైస్ మిల్లుల పై మెరుపు దాడులు నిర్వహించారు. ఉప్పునుంతల మండలం వెల్టూరులోని శ్రీనివాస రైస్ మిల్లు, వంగూరు మండలం తిప్పరెడ్డిపల్లి సాయి వెంకటేశ్వర రైస్ మి ల్లుల ద్వారా జడ్చర్ల గోదాంకు తరలించిన బియ్యం పౌరసరఫరాలశాఖ నుంచి ఇచ్చి న సంచుల్లో కాకుండా ఇతర బ్యాగుల్లో వచ్చినట్లు గుర్తించారు. రైస్‌మిల్లులను బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిందిగా సిఫార్సు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ సురేంద్రకరణ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. దీంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టిన అంశానికి సంబంధించి భారీ ఎత్తున అక్రమాలకు సహకరించిన అధికారులపై చర్యలకు కూడా రంగం సిద్ధమైంది.

భూములను ముంచే రిజర్వాయర్ వద్దు

▸▸ మల్లన్న సాగర్ రైతులకొక న్యాయం.. మాకొక న్యాయమా అంటూ బీజేపీ ధర్నా



ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న రైతులు, బీజేపీ నాయకులు

కల్వకుర్తిఅర్బన్, జనవరి 5: రాష్ట్రంలో భూ నిర్వాసితులందరికీ ఒకేవిధమైన న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకిచ్చిన పరిహారాన్ని ఈప్రాంత రైతులకూ అందించాలన్నారు. నాగర్‌కర్నూల్‌జిల్లా కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయం ముందు వెల్దండ మండలంలోని ఎర్రవల్లి, గోకారం, అజిలాపూర్, ఎర్రవల్లితండాల్లో భూమిని కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించి రైతులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తల్లోజుఆచారి మాట్లాడుతూ గోకారం సమీపంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ వల్ల ఈ ప్రాంతానికి ప్రయోజనం లేదని, తమ ప్రాంతాన్ని ముంచి నల్గొండకు సాగునీరందించడాన్ని రైతాంగం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఉసురుముడుతుందని హెచ్చరించారు. కరువు-కాటకాలతో అల్లాడుతున్న కల్వకుర్తి ప్రాంతంలోని అన్ని మండలాలకు సాగు నీరందించాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్డీవో రాజేష్ కుమార్‌కు అందజేశారు. ని రసన వ్యక్తం చేస్తున్నవారిని పోలీసులు అ రెస్ట్‌చేసి అనంతరం వ్యకిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ధర్నాలో బీజేపీ నేతలు దుర్గప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, ఎన్నంశేఖర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సృజనతోనే యువ పారిశ్రామికవేత్తల అభివృద్ధి

▸▸ పీయూ రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5 : సమాజాభివృద్ధిలో యువ పారిశ్రామికవేత్తలు భాగస్వాములై సృజనతో ముందుకు సాగాలని పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.పాండురంగారెడ్డి సూచించారు. ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో 'ఆవిష్కరణలు, వ్యవస్థీకృత భారతదేశ అభివృద్ధి'పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. శుక్రవారం ముగింపు సమావేశానికి ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యాదగిరి హాజరై ప్రసంగించారు. ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, సుస్థిరాభివృద్ధి అంశాలు భవితపై ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో స్వయం ఉపాధిని పొంది పదిమందికి ఉపయోగపడే విధంగా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యం కాకుండా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎన్ ఆర్ కాటన్ మిల్స్ యజమాని మద్ది అనంతరెడ్డి, సదస్సు కన్వీనర్ డాక్టర్‌విజయ్‌కుమార్, కేవీఐసీ సభ్యులు చంద్రమౌళి, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వాణిజ్యశాఖ అధ్యాపకులు ఎన్ .సురేష్, డాక్టర్ ఇ.శంకర్, అనితారాణి, సజాన్ అలి, నాగరాజచారి, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.





వ్యవసాయాధికారుల తనిఖీలో అక్రమంగా నిల్వ చేసిన పట్టుబడ్డ అనుమతి లేని విత్తనాలు

తనిఖీలు ముమ్మరం

- రెండో రోజూ కొనసాగిన ఐటీ దాడులు
- సీడ్ కంపెనీ నిర్వాహకుల ఇళ్లలో సోదాలు
- వెలుగు చూస్తున్న అక్రమాలు
- రూ. కోట్లలో పన్ను ఎగవేత
- గుట్టు రట్టవుతున్న కాటన్ సీడ్ దందా

ఆంధ్రజ్యోతి, గద్వాల జనవరి 5: ఐటీ అధికారుల దాడుల్లో సీడ్ కంపెనీల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. నివ్వెరపోయే విషయాలు బయటపడుతున్నాయి. పత్తి విత్తన కంపెనీలు ప్యాకెట్‌కు రూ.420 నుంచి రూ.450 చెల్లిస్తుండగా రూ.600 ఇస్తున్నట్లుగా రికార్డులోనమోదు చేసినట్టుగా సమాచారం. దీనికితోడు విత్తన కంపెనీలు మరో 20 లక్షలప్యాకెట్లను ఎలాంటి లెక్కలు లేకుండా సేకరిస్తున్నట్టు తెలిసింది. ఆర్గనైజర్లు కూడా 14 శాతం కింద రూ.140 కోట్ల ఐటీ పన్నులు ఎగవేస్తున్నారన్నసమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. అంటే కాటన్ సీడ్‌లో ప్రతియేటా రూ.300 కోట్ల నుంచి రూ. 500 కోట్ల లావాదేవీలకు పన్ను ఎగవేస్తున్నట్టు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా మిల్లుల్లో రైతుల నుంచి జిన్నింగ్ చేసినందుకు డబ్బుతోపాటు తరుగు పేరున ఏడు కిలోల పత్తి విత్తనాలను తీసుకోవడం, డీ లింటేషన్ పేరుతో మరింత కటింగ్ పెట్టడం, ఇచ్చిన పెట్టుబడికి రూ.రెండు చొప్పున వడ్డీ తీసుకోవడం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి విత్తనాలను పండించిన రైతులను దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పలువురి గ్రామాలు.. ఇళ్లలో..

గద్వాలలో రెండో రోజు కూడా ఐటీ దాడులు జరిగాయి. విషయాలు వెల్లడించడానికి మాత్రం అధికారులు నిరాకరిస్తున్నారు. కాటన్ సీడ్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సత్యారెడ్డి సొంత గ్రామాల్లో, గృహాల్లో కూడా సోదాలు కొనసాగిస్తున్నారు. వీరితోపాటు మీర్జాపురం రామచంద్రారెడ్డి, ఈశ్వరయ్యతోపాటు గద్వాలలోని అన్ని కాటన్ మిల్లుల యజమానుల ఇళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో ఐటీ అధికారులు ఏమి శోధించారనే విషయాన్ని మాత్రం బయటకు పొక్కనీయడం లేదు. 12 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు నలుగురు కమిషనర్ల పర్యవేక్షణలో దాడులు చేస్తున్నారు. శుక్రవారం రాజశేఖర్‌రెడ్డి, సత్యారెడ్డి ఇళ్లలోకి సబ్ ఆర్గనైజర్లను, కొందరు రైతులను పిలిపించుకొని వారి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నట్లు తెలిసింది.

రైతుల సంఘాల ఫిర్యాదుతోనే దాడులు..?

సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘాలు గద్వాలలో సంవత్సరం నెల రోజులపాటు ఆందోళనలు చేశాయి. ఈ మేరకు కలెక్టర్, ఎస్పీ విత్తన కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతు సంఘాల నాయకులతో మూడు సార్లు సమన్వయ సమావేశం నిర్వహించారు. అయితే రైతు సంఘాల డిమాండ్లలో ఒక్కదానికి కూడా అంగీకరించలేదు. వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి సమక్షంలో కూడా చర్చలు జరిగాయి. అప్పటికి కూడా ఫలితం కనిపించకపోవడంతో రైతు సంఘాలు సీఎం చంద్రశేఖర్‌రావును కలిసి ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలోనే అధికారుల దాడులు ముమ్మరమైనట్లు తెలుస్తోంది. దీనికి తోడు కొందరు సీడ్ ఆర్గనైజర్లు రాజకీయాలను శాషించడం కూడా అధికార, ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదు. ఐటీ దాడులకు ఇది కూడా ఒక కారణమనే చర్చ నడుస్తోంది.



కొనసాగుతున్న ఐటీ దాడులు

● రెండో రోజు 12 బృందాల సోదాలు

గద్వాల ఆంధ్రజ్యోతి, జనవరి 5: జోగుళాంబ గద్వాల జిల్లాలో రెండు రోజులుగా ఐటీ దాడులు శుక్రవారం కూడా కొనసాగుతున్నాయి. గురువారం గద్వాలకు వచ్చిన ఐటీ అధికారులు అన్ని మిల్లులపై దాడులు నిర్వహించారు. మిల్లులోని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మిల్లు యజమానుల ఇండ్లలో కూడా సోదాలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రానికి కూడా కాటన్ సీడ్ అసోసియేషన్ అధ్యక్షుడు బండ్ల రాజశేఖర్‌రెడ్డి, బిజ్వారం సత్యారెడ్డితోపాటు మరికొంత మంది సీడు ఆర్గనైజర్ల గృహాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఐటీ అధికారులు కొంత మంది సబ్ ఆర్గనైజర్లను అధికారులు విచారించారు. అనంతరం కొంత మంది రైతులను మరికొంత మంది సీడు ఫెయిల్ అయిన రైతులతో విచారణ నిర్వహించారు. ఫెయిల్యూర్ సీడు విత్తనాలను ఏం చేస్తున్నారని రైతులను ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మధ్య మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో నకిలీ విత్తనాల ప్యాకెట్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ ప్యాకెట్లకు సంబంధించిన విత్తనాలను గద్వాల నుంచి సరఫరా చేసినట్లు నిందితులు చెప్పారు. దీంతో నకిలీ విత్తనాల సరఫరాకు అడ్డాగా మారిన గద్వాల నుంచి విత్తనాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. శుక్రవారం గద్వాలలో 12 బృందాలతో దాడులు కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు దాడుల్లో ఏం జరిగిందన్న విషయాన్ని మీడియాకు వెల్లడించేందుకు అధికారులు ముందుకు రావడంలేదు.


ఖాతాలు.. ఖల్లాస్

- ఉద్యోగులకు తెలియకుండానే జీపీఎఫ్ నిధులు మాయం
- అటెండర్ ఖాతా నుంచి భారీ మొత్తం స్వాహా
- రిటైర్‌మెంట్ నేపథ్యంలో దరఖాస్తు చేసుకుంటే వెలుగులోకి
- విషయం తెలిసి బోరున విలపించిన అటెండర్
- వ్యవహారం బయటకు రాకుండా ఉండేందుకు ప్రైవేట్ సెటిల్‌మెంట్
- పార్ట్ పేమెంట్‌కు దరఖాస్తు చేసుకున్న మరో ఉపాధ్యాయుడి ఖాతా నుంచి రూ.1.50 లక్షలు
- రిటైరై ఏడాదైనా ఖాతా సెటిల్ చేయడం లేదని మరో ఉపాధ్యాయుడి ఆవేదన
- సుమారు 16వేల ఖాతాలు గలిగిన జడ్పీ జీపీఎఫ్
- ఖాతాల నిర్వహణలో లోపభూయిష్ట విధానంపై ఉద్యోగుల్లో అసంతృప్తి

(మహబూబ్‌నగర్, జనవరి 5, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : భవిష్యత్ అవసరాలకు అందివస్తుందనే నమ్మకంతో ఉద్యోగులు పైసాపైసా కూడబెట్టుకున్న జీపీఎఫ్ (జనరల్ ప్రావిడెండ్ ఫండ్) ఖాతాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఖాతాదారుల (ఉద్యోగుల) అనుమతి, అంగీకారం లేకుండా వారి ఖాతాల్లో నిధులు చెల్లింపులు జరుగుతుండడం జీపీఎఫ్ నిర్వహణలో చేతివాటాన్ని తెలియజేస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ పరిధిలో జీపీఎఫ్ ఖాతాల్లో ఖాతాదారులకు తెలియకుండానే నిధులు డ్రా అయిన సంఘటనలు వెలుగులోకి రావడం ఇక్కడి ఖాతాల నిర్వహణ అస్తవ్యస్తతీరుని తెలియజేస్తోంది. రిటైర్ అయిన ఉద్యోగుల ఖాతాలు సెటిల్ చేయడంలో విపరీతమైన జాప్యం ప్రదర్శించడం, ఖాతాదారులకు తెలియకుండానే వారి ఖాతాల్లో నిధులు డ్రా అవడం లాంటి సంఘటనలు తెరమీదకు వస్తుండడం ఇక్కడి లోపభూయిష్టస్థితికి దర్పణం పడుతోంది.

ఉపాధ్యాయుడి ఖాతాలోంచి..

దేవరకద్ర నియోజకవర్గానికే చెందిన మరో ఉపాధ్యాయుడు తన అవసరాల నిమిత్తం జీపీఎఫ్‌లో పార్ట్ పేమెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అయితే సదరు ఉపాధ్యాయుడి ఖాతాను పరిశీలిస్తే అందులో ఇప్పటికే రూ.1.50 లక్షలు డ్రా అయినట్లు తేలింది. దీంతో ఇప్పటి వరకు తాను ఎలాంటి పేమెంట్ తీసుకోలేదని, తన ఖాతా నుంచి వేరేవారు ఎలా డ్రా చేస్తారని నిలదీస్తే, ఖాతాను సరి చూస్తామని నచ్చజెబుతున్నట్లు తెలిసింది.



విశ్రాంత ఉద్యోగికి దక్కని ప్రశాంతత..

రిటైర్‌మెంట్‌కు ముందు తన ప్రమేయం లేకుండానే తన ఖాతాలో నిధులు వేరే వాళ్లు డ్రా చేసిన చేదు సంఘటన ఒక అటెండర్‌ది. రిటైర్‌మెంట్ అయ్యి సంవత్సరం గడుస్తున్నా ఇంకా ఫైనల్ పేమెంట్ కాకపోవడంపై మరో ఉపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి జడ్పీలోని కార్యాలయానికి వచ్చి పోతున్నా తన గోడును పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం ఉద్యోగులకు రిటైర్‌మెంట్ రోజే రావాల్సిన అన్ని బెనిఫిట్లు ఇస్తామని ప్రకటిస్తుంటే ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహారం సాగుతోందని, సంబంధిత సెక్షన్ నిర్వహణ సక్రమంగా లేదని వాపోయారు.

అటెండర్ జీపీఎఫ్ ఖాతాలో నిధులు ఆమెకు తెలియకుండానే డ్రా

నిఘా

జిల్లా పరిషత్ లో జీపీఎఫ్ ఖాతా కలిగిన దేవరకద్ర నియోజకవర్గంలోని ఒక హైస్కూల్‌లో పనిచేసే అటెండర్ మరో నెలలో రిటైర్ కానున్నారు. ఉద్యోగం పొందిన రోజు నుంచి ఇప్పటి వరకు నెలనెలా తన వేతనంలో కొంత మొత్తాన్ని జీపీఎఫ్‌లో జమ చేస్తూ వచ్చారు. 30 సంవత్సరాల సర్వీసులో దాదాపు రూ.8 లక్షల వరకు జీపీఎఫ్ వస్తుందనే నమ్మకం ఉండేది. రిటైర్‌మెంట్ సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో తాజాగా ఆమె తన జీపీఎఫ్ ఖాతా ఫైనల్ పేమెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆమె ఖాతాను పరిశీలిస్తే, అప్పటికే ఆ ఖాతా నుంచి డబ్బు డ్రాచేసినట్లు తేలింది. జీపీఎఫ్ నిధి వస్తుందని, రిటైర్‌మెంట్ తర్వాత కుటుంబ అవసరాలకు, వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందనే ఆమె నమ్మకం వమ్ము కావడంతో దిక్కుతోచని స్థితిలో పడింది. విషం తెలిసి జడ్పీ ప్రాంగణంలోనే బోరుమని విలపించారు. అటెండర్ కుమారుడు ఆమె పనిచేసే పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుడిని ఆరా తీశారు. పరిస్థితిని జడ్పీ చైర్మన్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో సదరు ప్రధానోపాధ్యాయుడు వారికి నచ్చజెప్పాడు. జడ్పీలో పనిచేసే మరో ఉద్యోగితో కలిసి ప్రైవేట్‌గాఈ వ్యవహారాన్ని సెటిల్ చేస్తామని, మీకు అన్యాయం చేయబోమని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడు అటెండర్ ఖాతాలో రూ.3.50 లక్షలు జమ చేయించారు. ఇంకా రావాల్సిన మొత్తాన్ని కూడా ఇప్పిస్తామని, విషయాన్ని బయటకు చెప్పవద్దని ఒప్పందం చేసుకోవడం జడ్పీలో జీపీఎఫ్ నిర్వహణలో జరుగుతున్న అక్రమాల తంతును పట్టిచూపుతోంది.

సిబ్బంది ఉన్నా తప్పని ఖాతాదారుల ఇబ్బంది..

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ పరిధిలో జీపీఎఫ్ ఖాతాలు దాదాపు 16 వేలు ఉన్నాయి. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోకి వచ్చే స్వీపర్లు మొదలుకొని ఎంపీడీఓ స్థాయి అధికారుల వరకు ఇక్కడ ఖాతాలు కలిగి ఉన్నారు. జీపీఎఫ్ ఖాతాల్లో నెలనెలా ఉద్యోగుల వేతనాల్లోంచి వచ్చే నిధులు జమ చేయడం, ఖాతాలు సక్రమంగా నిర్వహించడం, దరఖాస్తు చేసుకున్న ఖాతాదారులకు పార్ట్ పేమెంట్లు, రిటైర్ అయిన ఉద్యోగులకు ఫైనల్ పేమెంట్లకు సంబంధించిన రికార్డుల నిర్వహణకు జడ్పీలో ప్రత్యేకంగా విభాగమే ఉన్నది. జీపీఎఫ్ ఖాతాలన్నింటినీ ఆన్ లైన్ చేయాల్సి ఉన్నా, కొందరు ఉద్యోగులు ఇంకా అందుకు అవసరమైన వివరాలు సమర్పించలేదని, జిల్లా నుంచి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లిన వారు, పదోన్నతులు పొంది వేరేచోటకు వెళ్లినవారు వివరాలు సమర్పించని కారణంగా కొన్ని ఖాతాలు ఇంకా ఆఫ్‌లైన్ లోనే ఉన్నాయని చెబుతున్నారు.

అధునిక పరిజ్ఞానం ఉన్నా.. అమలులో జాప్యం..

వేలాది మంది ఉద్యోగుల జీవితాలతో ముడిపడి ఉన్న జీపీఎఫ్ ఖాతాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంవల్లే అక్రమాలకు అవకాశం ఏర్పడిందనే అభిప్రాయాలు ఉద్యోగుల నుంచి వస్తున్నాయి. ప్రధానంగా ఖాతాలన్నింటినీ ఆన్ లైన్ చేయడంతో పాటు, ప్రతినెలా ఖాతాదారులకు వారి ఖాతాలో ఎంత సొమ్ము జమ అయిందో?, వడ్డీ ఎంత?, పేమెంట్లు జరిగితే వాటి గురించి సంక్షిప్తంగా సందేశాల రూపంలో తెలుపాలనే డిమాండ్ ఉద్యోగుల నుంచి వస్తోంది. ఉద్యోగులు వారి ఖాతాల్లో ఎంత సొమ్ము జమ అయ్యిందో తెలుసుకోవాలన్నా రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తోందని, దీన్ని సరిదిద్దకపోతే అక్రమాలకు ఫుల్‌స్టాప్ పడదని ఉద్యోగవర్గాల నుంచి అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

పరిశుభ్రతకు.. పరీక్ష

- జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాల ఆకస్మిక తనిఖీలు
- చెత్త సేకరణ, పబ్లిక్ టాయిలెట్ల వ్యవస్థ, డాక్యుమెంటేషన్లపై ప్రధాన దృష్టి
- గ్రేడింగ్ ఆధారంగా పట్టణాభివృద్ధికి కేంద్రం నుంచి నేరుగా నిధులు
- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న నగర పంచాయతీ సిబ్బంది

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్, జనవరి 5 : పట్టణ ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన పారిశుధ్య సమస్యను అధి గమించేందుకు కేంద్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలకు సమాయత్తమైంది. ఇందుకు సంబంధించి జిల్లాలోని నాలుగు నగర పంచాయతీల్లో ఢిల్లీ నుంచి వచ్చిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ఆకస్మిక తనిఖీలను ప్రారంభించింది. అచ్చం పేటలో గురువారం ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షణ్ తనిఖీలు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాల్లో కొనసాగునున్నాయి. ప్రధానంగా ఆరు అంశాలను లోతుగా పరిశీలించనున్న ఈ బృందం తమ దృష్టికి వచ్చిన అంశాల ఆధారంగా మార్కులను కేటాయించనుంది. క్షేత్ర స్థాయి పరిశీలన, ఆకస్మిక తనిఖీలు, పట్టణ పౌరుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు డాక్యుమెంటేషన్ ను కూడా తమ తనిఖీల్లో చేర్చనుండడం గమనార్హం.

వేధిస్తున్న చెత్త సేకరణ సమస్య

తడి, పొడి చెత్తలను వేరు చేసే ప్రక్రియ పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యానికి ప్రధాన అవరోధంగా మారింది. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 9,21,621 మంది జనాభా ఉండగా, 2,20,673 కుటుంబాలున్నాయి. ఒక చదరపు కిలో మీటరుకు 124 మంది నివసిస్తుండగా పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న జనాభా 10.190 శాతం ఉంది. నాగర్‌కర్నూల్ నగర పంచాయతీలో 7,892 ఇండ్లుండగా, కొల్లాపూర్‌లో 5,600, అచ్చంపేటలో 7,450, కల్వకుర్తి నగరపంచాయతీలో అత్యధికంగా 9,350 నివాస గృహాలున్నాయి. సంపూర్ణ పారిశుధ్యం కోసం పట్టణ ప్రాంతాల్లో చాలా ఏళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ వంటి ప్రత్యేక కార్యక్రమాలతో ఎంత మేరకు ప్రయోజనం కలుగుతుందనే అంశాన్ని లోతుగా అధ్యయనం చేయనుండడం కీలకంగా మారింది. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడడం కోసం తడి, పొడి చెత్తలను వేరు చేసి పంటలకు ఎరువులుగా ఉపయోగించడం, సేంద్రీయ ఎరువులను తయారు చేయడం, ప్లాస్టిక్, గాజు ఇతరత్రా వ్యర్థ పదార్థాల ద్వారా ఆదాయం పొందే అవకాశాలున్నప్పటికీ అందుకు అవసరమైన వ్యవస్థ బలంగా లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంటి నుంచే తడి, పొడి చెత్తను వేరు చేసే విధానం అమల్లోకి రాకపోవడం నగర పంచాయతీల్లో పారిశుధ్య నిర్వాహణకు ప్రధాన అవరోధంగా మారింది. పట్టణ ప్రాంతాలకు సమీపంలో డంపింగ్ యార్డుల కోసం స్థల సేకరణ జరగకపోవడం, జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బంది లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారింది. తడి, పొడి చెత్తలను వేరు చేయడానికి డబ్బాలను ఏర్పాటు చేసే ప్రక్రియ జిల్లాలోని నాలుగు నగరపంచాయతీల్లో ఇప్పటివరకు ఎక్కడా అమలు కాలేదు. ట్రాక్టర్లు, రిక్షాల ద్వారా సేకరిస్తుండడంతో తడి, పొడి చెత్త కలిసిపోతున్నాయి.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నగర పంచాయతీ కమీషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి

జిల్లాలో 50 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి

జిల్లాలోని నాలుగు నగర పంచాయతీల్లో రోజుకు 50 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండడం గమనార్హం. నాగర్‌కర్నూల్‌లో 13 మెట్రిక్ టన్నులు, అచ్చంపేటలో 12, కొల్లాపూర్‌లో 12, కల్వకుర్తిలో 13 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ఆకస్మిక తనిఖీల్లో చెత్త సేకరణ, వ్యక్తిగత మరుగుదొడ్లు, పబ్లిక్ టాయిలెట్ల వ్యవస్థపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. అదే విధంగా రైతు బజార్లు, చేపలు, మాంసం మార్కెట్లను కూడా సందర్శించి అక్కడి పరిస్థితుల ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వనుండడంతో జిల్లా వ్యాప్తంగా నగర పంచాయతీల్లో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం ఇచ్చే గ్రేడింగ్ ఆధారంగానే కేంద్రం నుంచి నేరుగా నిధులు రానుండడం గమనార్హం.



బహిరంగ మూత్రవిసర్జన జరిగే చోట ముగ్గులు వేస్తున్న నగరపంచాయతీ సిబ్బంది

విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నాం



స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటనల సందర్భంగా పారిశుధ్య సంబంధ విషయాలపై అన్ని వర్గాల ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తున్నాం. తడి, పొడి చెత్తను వేరు చేయడానికి అవసరమైన వ్యవస్థను రూపొందిస్తున్నాం. నాగర్‌కర్నూల్ నగర పంచాయతీలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయడానికి మూడు వేల బుట్టలను అందజేయనున్నాం. బహిరంగ మల మూత్ర విసర్జనను నియంత్రించడానికి పూర్తి చర్యలు తీసుకుంటున్నాం. స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం తనిఖీల సందర్భంగా ప్రజలు కూడా పాజిటివ్ అంశాలపై ఫీడ్ బ్యాక్ ఇస్తే పట్టణాభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచ నేరుగా నిధులు వస్తాయి.

- జయంత్‌కుమార్‌రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్, నాగర్‌కర్నూల్

ముత్యాల ముగ్గు..



22 చుక్కలు 22 వరుసలు



పి. విజయలక్ష్మి
అనంతపురం,
జోగుళాంబగద్వాల






21 చుక్కల నుంచి 1

బి. స్రవంతి
జీనియస్ హైస్కూల్
వనపర్తి






25 చుక్కలు మధ్యచుక్క 13 వచ్చేవరకు

వాణి,
మహబూబ్‌నగర్,
రాజేంద్రనగర్



22 చుక్కలు
2 వరుసలు
2 వరకు



బలపాల సునిత
పెబ్బేరు,
వనపర్తి జిల్లా

చక్కని చుక్కల ముగ్గులకు ఆహ్వానం

చుక్కల ముగ్గులు ముచ్చటగా తెల్లకాగితంపై వేయండి.. చక్కని రంగులు నింపండి.. మీ స్మార్ట్‌ఫోన్‌తో మంచి ఫొటో తీసి మాకు వాట్సాప్‌లో పంపించండి. మేము ప్రచురిస్తాం. మీ ఫోటోను జత చేయడం మరచిపోకండి.

9573780107
9866922730

ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?




నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ది ఏ దేశం?
   ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
   సి) ఇంగ్లండ్ డి) ఇటలీ
2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
   ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
   సి) కరేబియన్ డి) జపాన్
3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
   ఎ) పడమర నుంచి తూర్పునకు
   బి) తూర్పు నుంచి పడమరకు
   సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
   డి) దక్షిణం నుంచి ఉత్తరానికి
4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
   ఎ) కక్ష్య బి) అక్షం
   సి) భూ నాభి డి) భూమధ్య రేఖ
5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
   ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
   సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ
6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
   ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
   సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం
7. 'లాటిట్యూడ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
   ఎ) లాటిన్ బి) గ్రీక్
   సి) రోమన్ డి) అరబిక్
8. లాటిట్యూడ్ అంటే అర్థం?
   ఎ) పొడవు బి) నిలువు
   సి) దూరం డి) వెడల్పు
9. Hemisphereలో Hemi అంటే అర్థం?
   ఎ) అక్షాంశం బి) రేఖాంశం
   సి) సగభాగం డి) పావు భాగం
10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
    ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడో
    సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్
11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
    ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
    బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
    సి) మొత్తం రేఖాంశాలు 180
    డి) లండన్ లోని గ్రీన్ విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు
12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
    ఎ) ఇవి సమాంతర వృత్తాలు
    బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
    సి) వీటి సంఖ్య 180
    డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు
13. యాంటి మెరిడియన్ అంటే?
    ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
    సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం
14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
    ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని
15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
    ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
    సి) ఆయన రేఖలు డి) ధృవాలు
16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
    ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
    సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక
17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
    ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) పైవేవీ కావు
18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
    ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) అలలు
19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
    ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
    సి) తరంగాలు డి) అలలు
20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
    ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి
21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
    ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
    సి) జీవం డి) నీటి ఆవిరి
22. మధ్యధరా సముద్ర ద్వీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
    ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
    సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు
23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
    ఎ) జపాన్ బి) ఇటలీ
    సి) ఈక్వెడార్ డి) టాంజానియా
24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
    ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
    సి) మాయన్ డి) కోటోపాక్సి

టిఆర్‌టి - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
    ఎ) హిందూ బి) అట్లాంటిక్
    సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్
26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
    ఎ) క్రమక్షయం బి) రవాణా
    సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ
27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
    ఎ) క్రమక్షయం బి) రవాణా
    సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ
28. కొలొరాడో నది ప్రత్యేకత?
    ఎ) యూరప్‌లో అతి పెద్దనది
    బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
    సి) అతి పెద్ద అగాధ ధరిని కలిగి ఉంది
    డి) ఏడారి ప్రాంతంలో ప్రవహించేది
29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
    ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
    సి) బాసర డి) కందకుర్తి
30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
    ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
    సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు
31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
    ఎ) నయాగరా బి) ఎంజెల్
    సి) టుగెలా డి) జోగ్
32. ఎంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
    ఎ) చురుణ్ బి) అమెజాన్
    సి) ఓల్గా డి) నైలు
33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
    ఎ) మహానది బి) దామోదర్
    సి) శబర్మతి డి) శరావతి
34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
    ఎ) గంగా బి) సింధూ
    సి) గోదావరి డి) కృష్ణా
35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
    ఎ) నదులు బి) సముద్రాలు
    సి) గాలులు డి) హిమానీ నదాలు
36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
    ఎ) 8 బి) 10 సి) 13) డి) 18
37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
    ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
    సి) ఆయన రేఖలు డి) పైవన్నీ
38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
    ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
    ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ఎక్సో
40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
    ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మిసో
41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
    ఎ) మిసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో
42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
    ఎ) స్ట్రాటో బి) మిసో సి) థర్మో డి) ట్రోపో
43. 'సాధారణ క్షీణతక్రమం' అంటే?
    ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
    బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
    సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
    డి) ఉష్ణోగ్రలు వేగంగా తగ్గడం
44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
    ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
    సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు
45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
    ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) రోమన్
46. 'చినూడ్' అనే పదానికి అర్థం?
    ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
    సి) మంచు తుపాను డి) వడగాలులు
47. ఆల్ఫ్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
    ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ప్యూనా
48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
    ఎ) పాంపెరో బి) ప్యూనా సి) చినూక్ డి) లూ
49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
    ఎ) సిర్రస్ బి) క్యుములస్
    సి) నింబస్ డి) స్ట్రాటస్
50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
    ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
    సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు
51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం 'కైక్లోన్' అంటే అర్థం?
    ఎ) తుఫాను
    బి) చక్రీయ వర్షపాతం
    సి) తిరుగుతున్న
    డి) భారీ వర్షం
52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
    ఎ) ద్రవీభవనం
    బి) భాష్పీభవనం
    సి) ఆర్ద్రత
    డి) అవపాతం
53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
    ఎ) వర్షం బి) మంచు
    సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ
54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
    ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
    సి) స్పీడో మీటర్ డి) భారమితి
55. ఆక్స్‌భౌ సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
    ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
    సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు
56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
    ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
    సి) మిసో ఆవరణం డి) థర్మో ఆవరణం
57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
    ఎ) పిచుకలు బి) రాబందులు
    సి) చిరుతలు డి) పైవన్నీ
58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
    ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002
59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
    ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4
60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
    ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
    సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25)డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26)సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27)ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28)సి	40) బి	52) సి
5) సి	17) బి	29)బి	41) బి	53) డి
6) బి	18) సి	30)ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10)సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటి రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా:
Asst. Registrar, SRICCE,
National Institute of Technology,
Rourkela–769 008

వెబ్‌సైట్:
http://nitrkl.ac.in/OldWebsite/Jobs_Tenders/5ProjectFellowships/Default.aspx

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. 1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY						
		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.



అడ్మిషన్స్

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మక్తల్

టైరోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కృష్ణ, జనవరి 5: ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని టైరోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ సమితి ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సమితి తాలుకా అధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు తేజ, నాగేష్, తిమ్మప్ప, కర్రెప్ప, కర్రెం అంజి, మహాదేవ్ తదితరులున్నారు.



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సంక్షిప్తంగా..

'ఈనెల 10లోపు ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకోండి'

మాగనూర్, జనవరి 5: ప్రభుత్వం రాయితీపై రైతులకు అందించే ట్రాక్టర్ల కోసం ఈనెల 10లోపు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ గణేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాక్టర్లు అవసరమున్న రైతులు ఆధార్, పాసుబుక్కు, ట్రాక్టర్ కొటేషన్, బ్యాంకు అనుసంధానం, రైతు సంఘాల సభ్యులై ఉంటే తీర్మానం కాపీ అఫిడెవిట్‌ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించాలని ఆయన కోరారు.

కోస్గి మండలంలో..

కోస్గి, జనవరి 5: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లను అందజేస్తుందని ఏఓ ఎస్ఎన్ జాన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ, ఓసీలకు 50 శాతం, ఎస్సీలకు 95శాతం సబ్సిడీపై అందించబడుతుందన్నారు. మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 10లోపు మీసేవలో దరఖాస్తు చేసుకొని వ్యవసాయ కార్యాలయంలో అందించాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మక్తల్‌టౌన్, జనవరి 5: మక్తల్ పట్టణంలోని 14వ వార్డు(పోంబాయివీధి)లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాషా, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, కొండయ్యలు ప్రారంభించారు. రూ.3 లక్షల నిధులతో మురుగుకాల్వ, సీసీ రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మల్లికార్జున్, కాలనీవాసులు అబ్దుల్‌సల్మాన్, సంతోష్, కావలితాయప్పలు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న చెరువు

» మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి

నర్వ, జనవరి 5: రైతుల ప్రయోజనం కోసం అప్పటి ప్రభుత్వాలు మండలంలోని రాయ్‌కోడ్ గ్రామ కొత్త చెరువు సర్వే నంబర్ 69లో కబ్జాకు గురవుతున్న భూమిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి చెరువు అంతర్భాగం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నాయి బ్రాహ్మణులకు ప్లాట్లు కేటాయించాలని వినతి

మక్తల్‌టౌన్, జనవరి 5: మక్తల్ పట్టణంలోని సర్వే నెం.928/2లో నాయి బ్రాహ్మణులకు 50ప్లాట్లు చూపించారని కలెక్టర్‌కు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. ప్లాట్లు చూపించిన అధికారులు ఎవరికి పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పరుశరాం, శ్రీకాంత్, నర్సిములు, రమేష్, అంజి, సాయిలు, రాములు, శేఖర్, శివ, వెంకటేష్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

» నారాయణపేట బార్ అసోసియేషన్ సభ్యుడు సతీష్‌గౌడ్

ఊట్కూర్, జనవరి 5: సమాజంలో భాగమైన విద్యార్థులందరికి చదువుతో పాటు, చట్టాలపై కూడా పూర్తి అవగాహన అవసరమని నారాయణపేట బార్ అసోసియేషన్ సభ్యుడు సతీష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులను, చట్టాలను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరముందని అన్నారు. బాల్య వివాహాలు నేరమని, వీటిపై సమాజంలో అవగాహన పెంచాలని సూచించారు. అనంతరం న్యాయవాదులు రఘువీర్ యాదవ్, కాశీశ్వర్‌లు సమాచార హక్కు చట్టం, రోడ్డు వాహనాల చట్టం, బాలకార్మిక హక్కు చట్టంతో పాటు, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు. ఆ తర్వాత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, జేవీపీఎస్ జిల్లా కన్వీనర్ హాజమ్మ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్‌రవూఫ్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో అడ్వకేట్ భీంరెడ్డి, ఉపాధ్యాయులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జలాలుద్దీన్, అశోక్, శ్రీనివాస్ ఇతర న్యాయవాదులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



ఊట్కూర్ జూనియర్ కళాశాలలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న అడ్వకేట్ రఘువీర్‌యాదవ్



మక్తల్
వెంకటరమణ : ఎంసీఏ
రామచంద్ర : 2కంట్రీస్
మద్దూర్
సత్యనారాయణ : అజ్ఞాత్
కోస్గి
శ్రీలక్ష్మి : ఎంసీఏ

నేడు టీమాస్ ఫోరం మండల స్థాయి సమావేశం

ఊట్కూర్, జనవరి 5: మండల కేంద్రంలోని షాదీఖానాలో శనివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) మండల స్థాయి సమావేశం నిర్వహించతలపెట్టినట్లు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకట్రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర నాయకులు టి.సాగర్, జిల్లా కోకన్వీనర్ గులాంగౌస్‌లు హాజరవుతున్న ఈ సమావేశానికి ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామిక వాదులు హాజరు కావాలని ఆయన కోరారు.

గల్ఫ్ బాధితుల సమస్యలు గాలికొదిలిన ప్రభుత్వం

» తెలంగాణ కాంగ్రెస్ గల్ఫ్ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి

మక్తల్‌టౌన్, జనవరి 5: తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం గల్ఫ్ బాధితుల సమస్యలు గాలికొదిలేసిందని తెలంగాణ కాంగ్రెస్ గల్ఫ్ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల సమస్యలపై పలుమార్లు టీఆర్ఎస్ ప్రభుత్వానికి మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలో యువత ఉద్యోగాల కోసం నిత్యం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈనెల 8న డెహ్రాడూన్ లో గల్ఫ్ బాధితుల సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశం అనంతరం ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీకి గల్ఫ్ సమస్యలపై నివేదిక అందిస్తామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నప్ప, శరణప్పలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ కాంగ్రెస్ గల్ఫ్ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి

నిరుద్యోగ సమస్యను తీర్చండి

» బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్

మాగనూర్, జనవరి 5: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలను భర్తీచేసి నిరుద్యోగుల సమస్యను తీర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నరేందర్‌సాగర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తహసీల్ ముందు బీజేవైఎం ఆధ్వర్యంలో మారెప్ప అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వారు హాజరై, మాట్లాడారు. రాష్ట్ర ఉద్యమం, ఉద్యోగాల కోసం 1200మంది యువత ఆత్మహత్యలు చేసుకున్నారని వారి ఆత్మశాంతి కోసం నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు జయానందరెడ్డి, నాయకులు కె.కృష్ణయ్య, కనకరాజు, శ్రీకాంత్, అశోక్, నర్సిములు, నారాయణ, భీంరాజు, విజయ్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న సోమశేఖర్‌గౌడ్

తహసీల్ ముందు వీఆర్ఏల నిరసన

ఊట్కూర్, జనవరి 5: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మార్గండ గ్రామ వీఆర్ఏ బోయిని సాయిలు హత్యకు నిరసనగా శుక్రవారం తహసీల్ ముందు వివిధ గ్రామాల వీఆర్ఏలు నల్ల బ్యాడ్జీలను ధరించి గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. వీఆర్ఏలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాయిలు హత్యకు కారణమైన వారిని శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వీఆర్ఏలను ఇసుక విధుల నుంచి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ తిరుపతయ్యకు అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజప్ప, తిరుపతి, భీంరావ్, అరుంధతి, రాము, వెంకట్రాములు, బాలరాజు, మనోహర్, శ్రీనివాస్, సురేష్, జరీనాబేగం, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏలు

సబ్సిడీ మోటార్ల పంపిణీ

కోస్గి రూరల్, జనవరి 5: మండలంలోని గుండుమాల్‌లో 50 శాతం సబ్సిడీ కింద వచ్చిన మోటార్లను ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వర్షాధార అభివృద్ధి పథకం 2016-17 సంవత్సరం కింద గుండుమాల్ గ్రామం ఎంపికకావడం హర్షించదగ విషయమని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రెసిడెంట్ గోపాల్‌రెడ్డి, ఏఓ శ్యాముల్‌జాన్, ఏఈఓలు తిరుపతి, భువన, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సబ్సిడీ మోటార్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

'యోగాతో విద్యార్థులకు ఆరోగ్యం'

కోస్గి రూరల్, జనవరి 5: విద్యార్థులకు యోగాతో ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా సమన్వయ కార్యకర్త మైపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్జారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధనతో ఏకాగ్రత పెరుగుతుందని, ప్రశాంతమైన జీవనానికి యోగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగ సాధనను నిత్యం క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అర్జున్, సంధ్యారాణి, రామకృష్ణ, యువజన సంఘం సభ్యులు సతీష్, వెంకటేష్, హన్మంతు, చెన్నకేశవులు, మురళి, శ్రీహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్

10న మండల సమావేశం

హన్వాడ, జనవరి 5: 10వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నటరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాల ని కోరారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని సర్పంచX లు, ఎంపీటీసీలందరు సకాలంలో హాజరు కావాలన్నారు.

సంక్షిప్త వార్తలు

పెద్దఎత్తున గుట్కాల స్వాధీనం



వాహనంలో తరలిస్తుండగా పట్టుబడిన గుట్కా

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 5: పాలమూరు పట్టణంలో పెద్దఎత్తున పోలీసులు గుట్కాలను స్వాదీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన యండి. ఖాజామోహినుద్దీX జీపులో రాయిచూర్ నుంచి పాలమూరుకు గుట్కాలను తీసుకు వస్తుండగా వX టౌX పోలీసులు పక్కా సమాచారంతో రాయిచూర్, మహబూబ్‌నగర్ రహదారిలో శుక్రవారం వాహనాన్ని పట్టుకున్నారు. వాహనం రూ. 80వేలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు. ఇతర వస్తువుల మధ్యలో గుట్కాప్యాకెట్లను వేసుకొని తరలిస్తున్నారు. వాహనాన్ని సీజ్ చేసి ఖాజా మోహినుద్దీX పై కేసు నమోదు చేసినట్లు వX టౌX పోలీసులు తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

మిడ్జిల్, జనవరి 5: మండలంలోని రైతులు సబ్సిడీ ట్రాక్టర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ కృష్ణకిషోర్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల రైతులు ఈనెల 9లోపు దరఖాస్తులు చేసుకోవాలని, వివరాలకు వ్యవసాయశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

50 శాతం సబ్సిడీపై ట్రాక్టర్లు

నవాబ్‌పేట, జనవరి 5: ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా 50 శాతం రాయితీపై ట్రాక్టర్లు అందజేస్తుందని, అర్హత కలిగిన రైతులు భూమి పాస్‌పుస్తకంతో పాటు, ఆధార్, ఫొటోతో మండల వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని ఏఓ గోపినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మిడ్జిల్,జనవరి5, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాసంఘం 2018 క్యాలేండర్‌ను శుక్రవారం తహసీల్దార్ పాండునాయక్, సంఘం నాయకులు అవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరానికి టీపీయూఎస్ నిరంతరం పోరాడుతుందని వివరించారు. విద్యార్థులకు సరైన విద్యాను అందించడంలో కృషిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందిన వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం మండ ల అద్యక్షులు మోహన్‌కుమార్, ప్రదానకార్యదర్శి లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గీత, రియాజ్, పెర్సీ, రవికుమార్, విజయలక్ష్మీ, యుగంధర్‌రెడ్డి, మంజులతలతో పాటు తదితరులున్నారు.

భూ రికార్డుల వివరాలు తెలిపేందుకే గ్రామసభ

హన్వాడ, జనవరి 5: భూ రికార్డుల శుద్దీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసి భూముల వివరాలను ఆX లైX లో నమోదు చేసి ఆ వివరాలను రైతులకు వివరించేందుకే గ్రామసభ నిర్వహిస్తున్నామని తహసీల్దార్ జ్యోతి అన్నారు. శుక్రవారం నాయినోనిపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రికార్డుల శుద్దీకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మూడునెలలుగా గ్రామాల్లో తిరిగి ప్రతి భూమి యొక్క రికార్డు లెక్కను పక్కాగా పరిశీలించామన్నారు. మండలంలోని దేవాదాయ, ప్రభుత్వ అసైనX్డ భూములు లెక్కలు పూర్తిగా తేలాయన్నారు. గ్రామాల్లో స్మశాన వాటిక భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత, ఎన్ని చెరువులున్నాయి, సాగు ఎంత ఉంది, శిఖం ఎంత ఉందని వివరాలను తెలుసుకొని ఆX లైX లో నమోదు చేసినట్లు తెలిపారు. వాటి వివరాలు వారం రోజుల పాటు గ్రామ పంచాయతీలో ఉంచడం జరుగుందని ఏవైన సమస్యలుంటే వెంటనే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచX అరుణ, రెవెన్యూ అధికారి రమేశ్వర్‌రావు, వీఆర్‌ఓ సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ జ్యోతి

పాఠశాలలను పరిశీలించిన స్టేట్ మానిటరింగ్ బృందం



చిన్నదర్పల్లిలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మానిటరింగ్ బృందం

హన్వాడ, జనవరి 5: మండలంలోని కేజీబీవీ పాఠశాల, చిన్నదర్పల్లి జడ్పీహెచX ఎస్, పీఎస్ పాఠశాలలను శుక్రవారం పాఠశాల స్టేట్ మానిటరింగ్ బృందం సందర్శించి 3 ఆర్‌ఎస్ అంశాలపై పరిశీలించారు. తెలుగు, గణిత, ఆంగ్లం అంశాలలో ప్రారంభ పరీక్ష, అంత్య పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అదే విధంగా పుస్తకాల బ్యాగ్ బరువును విద్యార్థులను అడిగి తెలుసుకొని పరిశీలించారు. సీసీఈ అమల్లో ఉపాధ్యాయుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. త్రిఆర్‌ఎస్ కొనసాగింపులో ఇబ్బందులను తెలుసుకున్నారు. విద్యాప్రగతిపై పాఠశాలలో తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని మానిటరింగ్ సభ్యులు వేణుగోపాల్, చెన్నయ్య, తెలిపారు. గండీడ్ మండలంలో కూడా పర్యటిచినట్లు వారు తెలిపారు.

ప్రేయర్‌డేకు తరలిన క్రిస్టియన్‌లు

జడ్చర్ల, జనవరి 5: సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జాతీయ ప్రేయర్‌డేకు జడ్చర్ల నుంచి క్రిస్టియన్‌లు శుక్రవారం అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఏజెంల్ మినిస్ట్రీస్ సంస్థ ఫౌండర్ అన్నేగ్రహమ్‌లోట్జ్ నిర్వహిస్తున్న ప్రేయర్‌డేకు తరలివెళ్లారు. ప్రీతమ్, రూబెన్‌తో పాటు పలువురున్నారు.

మహాగర్జనకు తరలివెళ్లిన మత్స్యకార్మికులు

జడ్చర్ల, జనవరి 5: శంషాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ మత్స్యకార, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు శుక్రవారం జడ్చర్ల నుంచి మత్స్యకార్మికసంఘం, మత్స్యకారులు తరలివెళ్లారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి వివిధ వాహనాలలో సంఘం జిల్లా కార్యదర్శి తెలుగుసత్తయ్య ఆధ్వర్యంలో కృష్ణయ్య, వెంకటయ్య, శాంతయ్య, రాములు, అనం తయ్య, ఎల్లయ్య, మల్లయ్య, భీంరాజ్, చెన్నయ్య, శేఖర్ తరలివెళ్లారు.

'ట్రాక్టర్ యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోండి'

రాజాపూర్, జనవరి 5: మండలంలో అ ర్హత కలిగిన రైతులు ట్రాక్టర్ యూనిట్ల కోసం ఈనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఈఏడాది 219 ట్రాక్టర్ యూనిట్లు జిల్లాకు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు లను సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ సూచించారు.

'దరఖాస్తు చేసుకోండి'

బాలానగర్, జనవరి 5: మండలంతో పాటు, పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు ఈనెల 10వ తేదీలోపు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీ ట్రాక్టర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఓ ప్రశాంతX కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంఆర్‌సీల విధులకు టీచర్లు ఆసక్తి

- ఎంఈఓల ప్రోత్సాహంతో ఎంఆర్‌సీలలో టీచర్లు విధులు
- డీఈఓ ఆదేశాలు బేఖాతర్
- ఎంఆర్‌సీలలో బిల్లులు చేసేది టీచర్లే

ఎంఈఓ కార్యాలయాల్లో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో ఓ పక్క జిల్లాలో పాఠశాలలు మూతపడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం మాత్రం పాఠశాలలను బలోపేతం చేసేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. కానీ కొందరు ఉపాధ్యాయులు బోధన చేయాలంటే ఆసక్తి చూపడం లేదు. గతంలో మండల విద్యాశాఖ కార్యాలయాలలో ఎంఆర్‌పీలుగా ఉపాధ్యాయులు కొనసాగారు. అయితే గత నాలుగేళ్ల క్రితం వీరిని బోధనకే పరిమితం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంఆర్‌పీ పోస్టులను రద్దు చేసింది. పాఠశాల సమయంలో మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయులు పనిచేయకూడదని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆ నిబంధనలను గతంలో ఎంఆర్‌పీలుగా పనిచేసిన ఉపాధ్యాయులు తుంగలో తొక్కి యధావిధిగా ఎంఆర్‌పీలుగా కొనసాగుతున్నారు. పాఠశాలలకు వెళ్లకుండా నిత్యం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉంటూ ఉపాధ్యాయులకు సంబంధించిన వేతన బిల్లులు, సర్వీస్ బుక్కులకు సంబంధించిన పనులు, మండలానికి వచ్చిన నిధులు, తదితర పనులు చేస్తున్నామంటూ ఎంఈఓ కార్యాలయాల్లోనే ఉదయం నుంచి సాయంత్రం వరకు కాలయాపన చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఏమిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. తాజాగా జిల్లా కేంద్రంతో పాటు సమీప మండలాలలో ఎంఈఓ కార్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను డీఈఓ సోమిరెడ్డి హెచ్చరించారు. కానీ వాటిని బేఖాతర్ చేస్తూ కొందరు ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయాల్లోనే కొనసాగుతున్నారు. ఈ ఉపాధ్యాయులకు సంబంధిత మండల ఎంఈఓలు, ఉపాధ్యాయ సంఘాల అండదండలు ఉండడంతో వారిని విద్యాశాఖ అధికారులు కదిలించలేకపోతున్నారు. ఇటీవల ఓ మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నేతల మధ్య ఈ విషయంలో గొడవ కూడా జరిగిన విషయం తెలిసిందే. దీనిపై దృష్టి సారించి



ఎంఈఓ కార్యాలయం

నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవు

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు విధిగా పాఠశాలలకు వెళ్లాల్సిందే. వెళ్లకుండా ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఎంఈఓ కార్యాలయాల్లో పాఠశాల సమయాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సస్పెండ్ చేసేందుకైనా వెనుకాడేది లేదు.

- డీఈఓ సోమిరెడ్డి

గిట్టుబాటు ధర కోసం
రోడ్డెక్కిన రైతన్న


రైతుల ధర్నాకు మద్దతు తెలిపి బైటాయించిన ఎమ్మెల్యే

- ఐదు గంటల పాటు ధర్నా
- రైతులకు ఎమ్మెల్యే చిన్నారెడ్డి మద్దతు, రోడ్డుపైనే బైటాయింపు
- ఎమ్మెల్యే తదితరులను అరెస్టు చేసిన పోలీసులు
- కొద్దిసేపు పెనుగులాట

వనపర్తి వ్యవసాయం, జనవరి 5: ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుభాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రైతులు రోడెక్కారు. వేరుసెనగ ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చిన రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించకపోవడం, తక్కువలో తక్కువగా రూ.2609 లభించడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు. మార్కెట్ యార్డు ముందు ధర్నాకు దిగారు. మద్దతు ధర రూ.4450 కల్పించే వరకు ధర్నా విరమించేది లేదని పట్టుబట్టారు. విషయం తెలుసుకున్న కొత్తకోట సీఐ సోమ్‌నారాయణ్ సింగ్, పట్టణ ఎస్సై నాగశేఖరరెడ్డిలు అక్కడి చేరుకొని రైతులను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. అయినా జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ చైర్మన్ రావాలని పట్టుబట్టారు. పోలీసులు కూడా అధికారులకు ఫోన్ చేసినా అక్కడి రాలేదు.


ధర్నా చేస్తున్న రైతులు

అప్పటికే రైతులు ధర్నా చేపట్టి రెండుగంటలకుపైగా దాటింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, కాంగ్రెస్, సీపీఎం పార్టీ నాయకులు రైతులు చేపట్టిన ధర్నా దగ్గరకు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. వారితో పాటు రోడ్డుపైనే బైటాయించారు.

మద్దతు ధర ఇవ్వాల్సిందే: ఎమ్మెల్యే

రైతుల ధర్నానుద్దేశించి ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. మార్కెట్లో రైతులను దోచుకుంటున్నారన్నారు. కమిషన్ రూ.1.75 తీసుకోవాల్సి ఉండగా రూ.3.50 తీసుకుంటూ రైతులను నిట్టనిలువునా ముంచుతున్నారని ఆరోపించారు. రైతుల పరిస్థితి భాగా లేదన్నారు. ఒక వైపు కల్తీ విత్తనాలతో రైతు సతమతమవుతుంటే, మరో వైపు పండించిన పంటకు గిట్టుభాటు ధర లేకపోవడంతో విలవిలలాడిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. అనంతరం ధర్నా దగ్గరకు చేరుకున్న జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, ఆర్డీఓ చంద్రారెడ్డిలు ఎమ్మెల్యే, రైతులతో మాట్లాడారు. ధాన్యం నాణ్యతను బట్టి రేటు నిర్ణియించడం జరుగుతుందని, అయినా మద్దతు ధర రాని వారికి కొంత ధర ఎక్కువ మాట్లాడి ఇప్పించే ప్రయత్నం చేస్తానని చెప్పడంతో రైతులు ససేమీరా అన్నారు. మద్దతు ధర కల్పించే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.

ఎమ్మెల్యేతో పాటు పలువురి అరెస్టు

ధర్నా విరమించకపోవడంతో ఎమ్మెల్యేతో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి, వనపర్తి వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తదితరులను పోలీసులకు అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ధర్నా దగ్గర నుంచి వారు కదలకపోవడంతో పోలీసులు వారిని వాహనాల్లో ఎక్కించారు. ఎమ్మెల్యేను కూడా వాహనంలో ఎక్కించబోగా ఆయన మొండికేశారు. నాయకులకు పోలీసులకు మధ్య కొద్దిసేపు పెనుగులాట జరిగింది. చివరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అయితే మధ్యలో విశ్రాంతి కోసం కూర్చున్న సమయంలో మళ్లీ డీఎంవో వచ్చి మద్దతు ధర కల్పించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే సైతం మద్దతు ధర దక్కాకే ధాన్యం విక్రయిద్దామని రైతులకు చెప్పారు. పోలీసులు ఎమ్మెల్యేతో పాటు పలువురిని స్టేషన్‌కు తరలించారు.

కనిపించని పాలకవర్గం

ఐదు గంటల పాటు రైతులు గిట్టుభాటు ధర కల్పించాలని ధర్నా చేపట్టినా పాలకవర్గం సభ్యులు మాత్రం కనిపించలేదు. పాలకవర్గం పట్టించుకోకపోవడంపై పలువురు రైతులు విమర్శించారు. రైతుల శ్రేయస్సు కోసం ఏర్పడిన పాలకవర్గంలో ఒక్కరు కూడా అక్కడ కనిపించకపోవడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి.

ప్రజలకు అందుబాటులో ఇసుక

- జడ్పీచైర్మన్ బండారి భాస్కర్
- డబ్బులు కడితే ఇంటికే ఇసుక : జిల్లా కలెక్టర్ రజత్ కుమార్‌షైనీ
- ఇసుకలో ఎలాంటి నేరాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటాం : జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్

గద్వాల, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాల మేరకు అందుబాటు ధరల్లో ఇసుకను అందించడానికి ప్రభుత్వ అధికారులు చేపట్టిన చర్య గద్వాల ప్రాంతానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రజత్ కుమార్‌షైనీ, జిల్లా ఎస్పీ ఎస్.ఎం. విజయ్‌కుమార్‌తో కలిసి స్యాండ్ ట్యాక్సీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజల అవసరానికి కావాల్సినంత ఇసుకను ఇక నుంచి ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకొని డబ్బులు చెల్లిస్తే ఇసుక మన ఇంటికి చేరుకుంటుందన్నారు. ప్రభుత్వం ప్రజల కష్టాలను దూరం చేయడానికి, ఎలాంటి అవకవతకలు జరగకుండా ఉండటానికి ఈ ఆన్ లైన్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రజత్ కుమార్‌షైనీ మాట్లాడుతూ.. జిల్లాలో గత కొంత కాలంగా ఇసుక సమస్య చాలా ఉందని, వివిధ కారణాల వల్ల ఈ సమస్యను సకాలంలో తీర్చలేకపోయామన్నారు. ఆన్ లైన్‌లో ఇసుక బుక్ చేసుకుంటే 24గంటల్లో ఇసుక ఇంటి ముందు ఉంటుందన్నారు. జిల్లాలో మూడు రీచ్ లు ఉన్నాయని, అలంపూర్, రాజోళి చిన్న ధన్వాడ, తుమ్మిళ్ల నుంచి ఇసుక తీసుకునేందుకు వీలు ఉందన్నారు. ఇసుక కావాల్సినవారు సాండ్‌ట్యాక్సీ.కామ్‌లో లాగిన్ అయ్యి తమ పేరు, చిరునామ, ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్ నమోదు చేసిన వెంటనే ఎంత డబ్బు కట్టాలనేది ప్రత్యక్షమౌతుందన్నారు. ఐదు కిలోమీటర్ల దూరం ఉన్న వారికి రూ.1500కు ఒక ట్రాక్టర్ వస్తుందని గద్వాల టౌన్ వర్లకైతే రూ.5051కు ఖర్చు అవుతుందన్నారు. ఇసుక ట్రాక్టర్ అన్ని ఖర్చులు ఇందులోనే వచ్చేస్తాయన్నారు. రాబోయే 15 రోజుల్లో జిల్లాలో ఇసుక యార్డు కూడా ప్రారంభించబోతున్నామన్నారు. అనంతరం ఒక ట్రాక్టర్‌ను జడ్పీచైర్మన్, జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ వేణుగోపాల్, ఎ.డి మైన్స్ వెంకటేష్ పాల్గొన్నారు.


జెండా ఊపి ఇసుక ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, చైర్మన్

ఆర్ఎస్ఎస్‌లపై నీలినీడలు

- సమన్వయ సమితులపై స్పష్టతనివ్వని ప్రభుత్వం
- ఏకగ్రీవ తీర్మానాలు.. సభ్యుల ఎంపిక బుట్టదాఖలేనా?
- ఉలుకూ పలుకులేకుండా ఇంకెన్నాళ్లని ఆవేదన


పెబ్బేరు మండలంలో తొలిసారిగా జరిగిన రైతు సమన్వయ సదస్సు రసాభాసాలో ఎమ్మెల్యేను అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్)

వనపర్తి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రైతు సమన్వయ సమితులు.. మూడునెలల కింద ఏ నోట చూసినా ఇదే మాట.. ఏ గ్రామాన చూసినా సమితుల్లో ఎంపికైన సభ్యుల గురించే చర్చ. ఆదర్శ రైతు సంఘాల మాదిరిగా గ్రామం నుంచి జిల్లా వరకు ఏదో ఒక పదవిలో ఉంటామని ఆశపడ్డ అధికారపార్టీ కార్యకర్తలకు ఇంకా నిరాశే ఎదురవుతోంది. రైతు సమన్వయ సమితుల నియామకంపై జిల్లాలోని అధికార పార్టీ ముఖ్యనాయకులు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవ తీర్మానం చేసి, ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించినప్పటికీ, ఇంకా వారి నియామకంపై జీఓ వెలువడటం లేదు. దాదాపు జిల్లాలో 3705మంది కార్యకర్తలు ఏదో స్థాయిలో బ్రేకులు పడటంపై గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా వరకు తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నాయకులు మాత్రం తాము రైతు సమన్వయ సమితుల్లో పనిచేస్తున్నామని చెబుతున్నప్పటికీ వారి నియామకానికి సంబంధించి ఎలాం టి జీఓ నేటివరకు వెలువడలేదు. ఇక కొందరు సభ్యులు వ్యవసాయరంగం లో ప్రభుత్వం చేపట్టే అన్ని పథకాలకు కర్త, కర్మ, క్రియల్లో ఆర్ఎస్ ఎస్ సభ్యులను భాగస్వాములను చేస్తామని చెప్పి ఊదరగొట్టారని, కానీ నేటికీ సమితుల ఏర్పాటుపై ప్రభుత్వంనుంచి స్పష్టత లోపించడం బాధాకరమని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో పరిస్థితి ఇలా..

జిల్లాలో మొత్తం 223 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. అన్ని గ్రామాలకు గ్రామ సమితులతో పాటు 14 మండలాల సమితులు, ఒక జిల్లా సమితి కలిపి 3705మం దికి ఆర్ఎస్ఎస్‌ల్లో ప్రాతినిధ్యం కల్పించాలని ప్రతిపాదనలు పంపించారు. సాధారణంగా ఏ పార్టీ అయినా అధికారంలోకి వచ్చాక.. ఇతర పార్టీల నుంచి వలసలు ఉంటాయి. పదవుల కోసమో.. పనుల కేటాయింపుల కోసమో నాయకు లు జంప్ అవుతుంటారు. అదే విధంగా టీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి ఇబ్బడి ముబ్బడిగా కార్యకర్తలు వచ్చి చేరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు పార్టీలోకి క్యూ కట్టారు. అయితే ఉన్న పదవులు తక్కు వ కావడం.. వచ్చే అన్ని ఎన్ని కల్లో టిక్కెట్లు ఆశించే వారు ఉండటంతో రైతు సమన్వయ సమితుల ద్వారా నాయకులకు పదవులు ఇస్తే కొంతమందిని పార్టీకి అంటిపెట్టుకున్నట్లు ఉం టుందని ప్రభుత్వం ఆలోచించింది. స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకుల నుంచి హడావిడిగా ప్రతిపాదనలు తీసుకున్నప్పటికీ ఆ కమిటీల నియామకానికి సంబంధించి ఇంతవరకు జీఓ వెలువడలేదు. సభ్యుడిగా నియామకం అయినా ఎలాంటి జీతభత్యాలు ఉండవు కానీ ఓ హోదా ఉంటుందని ఆశపడ్డ కిందిస్థాయి కార్యకర్తలకు ఇంకా నిరాశే మిగులుతోంది.

ఉంటాయా? ఊడుతాయా?

ఆర్భాటంగా ఏర్పాటు చేయబోయిన రైతు సమన్వయ సమితులు ఉంటాయా? ఊడుతాయా? అనే చర్చ పలువర్గాల్లో జోరుగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్‌లను ఏర్పాటు చేయాలని భావించినప్పటి నుంచి తీవ్ర విమర్శలు, ప్రతిబంధకాలు ఎదురవుతూనే ఉన్నాయి. అలాగే ప్రభుత్వం తెచ్చిన జీఓలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయనే చర్చ కూడా అప్పట్లో జరిగింది. న్యాయ, పరిపాలన, కార్యనిర్వాహక అధికారాలు కట్టబెడితే.. కమిటీ సభ్యుల్లో విచ్చలవిడితనం ఎక్కువవుతుందని, ఇది రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకే విరుద్ధంగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం వెనక్కితగ్గిందా? పెట్టుబడి పథకం అమలు చేసేనాటికి జీఓ విడుదల చేస్తుందా? అనేది తేలాల్సి ఉంది.

[redacted] 'సంక్షిప్త వార్తలు

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
పాన్‌గల్ విద్యార్థినులు


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలతో ఉపాధ్యాయులు

పాన్‌గల్, జనవరి 5: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతీ, వ్యాయమ ఉపాధ్యాయురాలు రామచంద్రమ్మలు తెలిపారు. అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన అనూష 200 మీటర్ల పరుగు పందెంకు, మౌనిక షాట్‌పుట్, లాంగ్‌జంప్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలపై
పోలీసుల దాడులు

భూత్పూర్, జనవరి 5: మండలంలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలపై శుక్రవారం పోలీసులు దాడులు నిర్వహించి ధ్వంసం చేశారు. అదే గ్రామానికి చెందిన సమ్మప్ప అనే వ్యక్తికి సంబంధించిన కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేశారు. అదే విధంగా మండలంలోని వివిధ వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న కృత్రిమ ఇసుక తయారీ కేంద్రాలను ధ్వంసం చేసి సంబంధిత వ్యక్తులపై తహసిల్దార్ ముందు బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆస్తులు ప్రభుత్వపరం చేయాలి

- విలేకరుల సమావేశంలో నామాజీ

నారాయణపేట, జనవరి 5: సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పరం చేయడాన్ని స్వాగతిస్తున్నామని ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి ఆస్తులను అన్నింటిని ప్రభుత్వ పరం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగూరావు నామాజీ ఎమ్మెల్యే ఎస్సార్‌రెడ్డికి హితవు పలికారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్‌డీసీ విషయంలో మొదటి నుంచి బీజేపీ, బీజేవైఎం స్పష్టమైన దిశానిర్దేశంచేస్తూ వస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఏబీవీపీ, పీడీఎస్‌యూ, వామపక్ష విద్యార్థి సంఘాలు, బీజేవైఎం, బీజేపీలు చేపట్టిన ఆందోళన ఉద్యమాల ఫలితమే ఎస్ఎల్‌డీసీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అయినా కళాశాల యాజమాన్య కమిటీ ప్రజలను, అధ్యాపకులను, విద్యార్థులను, కోర్టులను, ఎమ్మెల్యేను సైతం తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వాస్తవాలను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టి మిగతా భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. జారీ అవుతున్న జీఓలపై నమ్మకం పోయిందని వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ అభివృద్ధికి ఎక్కడ అడ్డుపడదని అభివృద్ధి కోసం ముందు ఉంటామని స్పష్టంచేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు రతంగ్ పాండరెడ్డి, బోయలక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఈ నెల 8న ఎన్‌ వైకే ఇంటర్వ్యూలు

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 5: మహబూబ్‌నగర్ జిల్లాలోని నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌ వైకే)లో వాలెంటీర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువకులకు ఈ నెల 8న కలెక్టరేట్ లోని ఎన్‌ వైకే కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌ వైకే ఇన్‌ చార్జి కో-ఆర్డినేటర్ ఎన్‌ ఎస్ మనోరంజన్‌ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు నూతన మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, ఆత్మకూరు, మక్తల్, జడ్చర్ల, మద్దూరు, కొడంగల్ బ్లాక్‌లకు సంబంధించిన వారు మాత్రమే రావాలన్నారు.

ఆరుబయటే హాకా కాటాల జోరు

- పేట యార్డుకు పోటెత్తిన కంది ధాన్యం బస్తాలు
- సిబ్బందితో రైతుల వాగ్వాదం



ఓపెన్‌ షెడ్‌లో హాకా కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు ఇలా

నారాయణపేట, జనవరి 5: పేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని హాకా గోదాంకు శుక్రవారం కందుల ధాన్యం బస్తాలతో పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో రైతులు తరలివచ్చారు. కాగా గోదాంలో ఇదివరకు 3,779క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయగా అందులో ఏడు లారీల్లో 1,210క్వింటాళ్ల ధాన్యం బస్తాలను జడ్చర్లకు తరలించారు. ఇంకా ధాన్యం బస్తాలు నిండుకొని ఉండడంతో పాటు, 1500 బస్తాల వరకు విక్రయం కోసం నిరీక్షించాల్సి వచ్చింది. గురువారం రాత్రి వరకు కాటాలు ఓపెన్‌ షెడ్‌లోనే కొనసాగక కొంత మంది రైతుల ధాన్యం తూకాలు కాక నిరీక్షించిన రైతులు తమ కాటాలను చేయాలని సూపర్ వైజర్ భారతి, హాకా ఇన్‌ చార్జీ మూర్తి, అధికారి ఉమాపతిని నిలదీస్తు వాగ్వాదానికి దిగారు. ఇంకొంత మంది కాటాలు అయినా తమ వివరాలతో కూడిన పత్రాలు రాసేందుకు పోటీపడడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడి స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. మూర్తి రాసేపనిలో నిమగ్నం కాగా ఉమాపతితో పాటు సింగిల్ విండో సిబ్బంది, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌ వెంకట్రామారెడ్డి, డైరెక్టర్ రాంగోపాల్, బలరామ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ వీరారెడ్డి, బీకేఎస్ నాయకులు అనంత్‌ రెడ్డి, ప్రభూ మిస్కిన్‌ తదితరులు ఆందోళనకు దిగిన రైతులను నచ్చజెప్పారు. ఖాళీ బస్తాల కోసం రైతులు పరుగులు, రశీదులకు పోటీపడడం వంటి సంఘటనల మధ్య యార్డు కనిపించింది. కాగా రైతుల పరిస్థితి 'అమ్మబోతే అడవి కొనబోతే కొరివి' అన్న చందంగా కంది రైతులకు కన్నీరే మిగులుతుందని బలరామ కిసాన్‌ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు శివ వీరారెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు.

రాష్ట్రానికి పట్టిన చీడ కాంగ్రెస్సే

- తెలంగాణ పునర్‌నిర్మాణంలో కలిసి పనిచేద్దాం
- ముందే రాజీనామాలు చేస్తే బలిదానాలు జరిగేవా
- పేదింటి పెద్దదిక్కుగా సీఎం కేసీఆర్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



రాణిపేట గ్రామం నుంచి ర్యాలీగా వస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్, జనవరి 4: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని, దేశానికి, రాష్ట్రానికి పట్టిన చీడ కాంగ్రెస్ పార్టీ అని, 60 ఏళ్లుగా చేపట్టని అభివృద్ధిని 40 నెలలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసి చూపించిందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కోసం ఉద్యమించిన తరహాలోనే బంగారు తెలంగాణ, తెలంగాణ ప్రాంతపునర్‌నిర్మాణం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడు గిరినాయక్ అధ్యక్షతన శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగిన ఉర్కొండ, మిడ్జిల్ మండలాలకు చెందిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు రాణిపేట గ్రామం నుంచి వేలాది మంది కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు మంత్రి లక్ష్మారెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలోని కురుమ, యాదవ సంఘం నూతన భవన నిర్మాణానికి భూమిపూజచేశారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. తాము తెలంగాణ ఇచ్చామంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు 2001, 2009లోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుచేసింటే ఇంత మంది విద్యార్థులు, యువకులు తమ ఆత్మలను బలిదానం చేసుకునేవారుకరని అన్నారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, సకలజనుల సమ్మెకు కేంద్రం దిగివచ్చి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఆభివృద్ధిని చూసి తమ ఉనికిని కోల్పోతామనే భయంతో ప్రతి పక్షపార్టీల నాయకులు ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన అని చెప్పుకునే అ నాయకుడు ఈ ప్రాంతానికి చేసిందేమో ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి పేద ఇంటికి సీఎం పెద్దకొడుకులా పనిచేస్తున్నారన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ వరదలో కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోతుందని, తమకు దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కుక్కతోక పట్టుకొని ఏరు దాటిన చందంగా ఓ నాయకున్ని వెంటేసుకు తిరుగుతున్నారని టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌బాద్మీ అన్నారు. రాష్ట్రంలోని ఐకమత్యంగా ఉన్న గిరిజన జాతిమధ్య కులచిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ నేడు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాకులాడుతోందని టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి వాల్యానాయక్ అన్నారు.

అంతకు లక్ష్మారెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సన్మానించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 2వేల మంది కార్యకర్తలకు మంత్రి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీఆర్‌ఎస్‌వీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భాస్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి కేక్ కట్‌చేశారు.



విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి.

ఉర్రూతలూగించిన సాయిచంద్ ఆటపాట

సమావేశంలో కళాకారుడు సాయిచంద్ ఆటపాటలు కార్యకర్తలను ఉర్రూతలూగించాయి. అనుకున్నదానికంటే సమయం మించినా కార్యకర్తలు పక్కకు వెళ్లకుండా ఆలకించారు.

రూ.150కోట్ల ప్రతిపాదనలు పంపుతాం

- పీయూ వీసీ ప్రొఫెసర్ భుక్యా రాజారత్నం
- పాలమూరు యూనివర్సిటీ దశాబ్ది క్యాలెండర్ ఆవిష్కరించిన పీయూ వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు
- పరిశోధనలపై ప్రత్యేక దృష్టి
- బాలికలకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణాలు చేపడతాం

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 5: ఈ ఏడాది మార్చి బడ్జెట్‌లో పీయూకు రూ. 150 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతామని పీయూ వీసీ ప్రొఫెసర్ భుక్యారాజారత్నం తెలిపారు. శుక్రవారం పీయూ పరిపాలనా భవనం సమావేశ మందిరంలో పాలమూరు యూనివర్సిటీ ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పీయూ దశాబ్ది క్యాలెండర్‌ను పీయూ వీసీ రాజారత్నం, రిజిస్ట్రార్ ఐ.పాండురంగారెడ్డి, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్‌లో అధిక నిధులకు ప్రతిపాదనలు పంపుతున్నామని అన్నారు. ఈ ఏడాది యూనివర్సిటీలో 250 మంది బాలికల కోసం ప్రత్యేక హాస్టల్‌ను, రిజిస్ట్రార్, అధ్యాపకుల కోసం క్వాటర్స్. వనపర్తిలో బాలబాలికల హాస్టల్ వివిధ విభాగాల పరిశోధనల కోసం రీసెర్చ్ సెంటర్ నిర్మాణాలకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థుల పరిశోధనలకు సంబంధించి ప్రత్యేక కంప్యూటర్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

వీటితో పాటు విద్యార్థుల ఉద్యోగంలో స్థిరపడడం కోసం అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. యూనివర్సిటీలో వాటర్ సప్లై కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం. పీయూ అంతర్గత రోడ్లు, మినీ స్టేడియం నిర్మాణాల కోసం కృషి చేస్తామని అన్నారు. న్యాక్ అక్రిడేషన్‌ దరఖాస్తు కోసం ఇప్పటికే 70 శాతం వర్క్ పూర్తి చేస్తామని, మిగితా ఈ నెల 22లోపు పూర్తి చేస్తామని అన్నారు. 15 రోజుల్లో పీయూలో 10 ప్రొఫెసర్, 12 అసోసియేట్ ప్రొఫెసర్, 41 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. అధ్యాపకుల భర్తీ అనంతరం నాన్‌ టీచింగ్ పోస్టు భర్తీకి కృషి చేస్తామని తెలిపారు. పీయూ 230 మంది నాన్‌ టీచింగ్ ప్రతిపాదనలు పంపాము. అనుమతి రాగానే భర్తీ చేస్తామన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనాలు పెంచినట్లు ఆర్థికశాఖ ఆమోదం తెలిపిందని, వేతనాలు పెంచినట్లు పీయూకి జీఓలు రాగానే అమలు పరుస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ నర్సింహన్‌ సూచనల మేరకు యూనివర్సిటీలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న కోర్సులను ప్రారంభించాలని సూచించారన్నారు. అన్ని మౌలిక వసతులు ఏర్పరచుకొని కొత్తకోర్సులను ప్రారంభిస్తామని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీయూ వీసీ ప్రొఫెసర్ భుక్యా రాజారత్నం

ఈ కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ఐ.పాండు రంగారెడ్డి, ప్రత్యేక అధికారి మదుసుదన్‌ రెడ్డి, పీయూ యూజీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ పిండిపవన్‌ కుమార్, పరిక్షల నిర్వాహణ అధికారి గిరిజ మంగతయారు, పీయూ పీజీ ప్రిన్సిపాల్ డా.యాదిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఎంఈడీ విభాగం ప్రిన్సిపాల్ డా.నర్సింములు, పార్మసి ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, అదనపు పరీక్షల నిర్వాహణ అధికారులు రాజ్‌కుమార్, నూర్జహాన్‌ బేగం, అధ్యాపకులు, నాన్‌ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మక్తల్

- ఘనంగా 35వ మహాపూజ



మక్తల్‌టౌన్, జనవరి 5: స్వామియే శరణం అయ్యప్ప, హరిహర సుత అయ్యప్ప, ఆపాద్బాంధ అయ్యప్ప అంటూ శుక్రవారం అయ్యప్ప స్వాములు మక్తల్ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. గురుస్వామి అశోక్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ఆలయంలో వేద మంత్రోశ్చరణల మధ్య మహాపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు మక్తల్ పట్టణంలోని ఉమా మహేశ్వర ఆలయం నుంచి కలశ ఊరేగింపు కలశ ఊరేగింపు నిర్వహించారు. అంతేకాకుండా ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌ ఆధ్వర్యంలో పరిసరాలను కలుషితం చేయొద్దు. అయ్యప్పస్వామి సాక్షిగా ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం అంటూ బ్యానర్ పట్టణవాసులను కనువిందు చేసింది. అనంతరం అయ్యప్పస్వామి ఆలయంలో భజన సంకీర్తనలతో స్వామివారికి పంచామృతాభిషేకం, మహాపూజలు కొనసాగాయి. దీంతో ఆ ప్రాంతం మొత్తం అయ్యప్ప స్వాముల భజన, సంకీర్తనలతో మార్మోగింది. 18సార్లు మాల వేసిన వారికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత అలవర్చుకొని నిత్యం భగవంతున్ని ప్రార్థించుకోవాలని హంపీ పీఠాధిపతి, విద్యారణ్య స్వామి, నేరడ్‌గం పీఠాధిపతి సిద్దిలింగ స్వామిలు భక్తులకు సూచించారు. శుక్రవారం అయ్యప్ప స్వామి 35వ మహాపూజకు వారు ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, మాజీ ఎమ్మెల్యే కె.దయాకర్‌రెడ్డి, జడ్పీటీసీ వి.శ్రీహరి, మార్కెట్ ఛైర్మన్‌ నర్సింహగౌడ్, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గుప్తా, సీనియర్ నాయకులు అక్కల సత్యానారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, వర్కటం జగన్నాథ్‌రెడ్డిలను అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు.



మహాపూజ నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

కణకవర్షం దక్కించుకున్న మార్కెట్ ఛైర్మన్

మక్తల్ రూరల్: మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాగౌడ్ శుక్రవారం మక్తల్ అయ్యప్ప గుడి వద్ద జరిగిన మహాపూజలో స్వామి వారి కణకవర్షంను లక్ష రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామెహన్‌రెడ్డి ఆయనకు శాలువతో సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతిమణి చిట్టెం సుచరితమ్మ, అనుగొండ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?




How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?

పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▸..........
2. భవంవై ▸..........
3. శ్చితానిర్థం ▸..........
4. ధుబంత్రులుమి ▸..........
5. కరాపోలుక ▸..........

ఆణిముత్యం

ఒర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________


జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

ట్రిబుల్ తలాక్‌పై లోపభూయిష్ట విధానం

- ముస్లిం మహిళలపై ప్రేమ ఉంటే మహిళా రక్షణ చట్టం తెండి
- డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా

మహబూబ్‌నగర్, జనవరి 5: కేంద్ర ప్రభుత్వం సమాజాన్ని విడదీసేందుకు స్పష్టమైన విధానంమంటూ లేకుండా త్రిబుల్ తలాక్ బిల్లును తీసుకువస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఎవరినీ సంప్రదించకుండా స్పష్టమైన విధివిధానాలు లేకుండా బిల్లు తీసుకురావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలైన శివసేన, ఏఐఏడీఎంకె, టీడీపీ, బీజూపట్నాయక్, లాలూప్రసాద్, ములాయం సింగ్‌యాదవ్‌లు కూడా వ్యతిరేకిస్తున్నారని, అయితే కేవలం కాంగ్రెస్ అడ్డుకుంటుందని బీజేపీ దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రిబుల్ తలాక్ అనేది ఇస్లాంకు వ్యతిరేకంగా కొందరు దుర్వినియోగం చేస్తున్నారని దీన్ని చట్టం చేయాలని సుప్రీంకోర్టు పార్లమెంట్‌కు సూచించిందన్నారు. పెళ్లి అనేది ముస్లింలో ఒక ఒప్పందమని, తలాక్ బిల్లు పేరుతో సమాజాన్ని విడదీసే ప్రయత్నం సరికాదన్నారు. భర్తలను మూడేళ్లు జైలులో పెడితే వారి కుటుంబపరిస్థితి ఏంటన్నారు. ఆ కుటుంబాన్ని పరిరక్షించేదెవరని ప్రశ్నించారు. నిజంగా ముస్లింల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే తెలంగాణ ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పంపిన అసెంబ్లీ తీర్మాణాన్ని ఆమోదించి రిజర్వేషన్లు కల్పించాలని, మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. సరైన విధానం లేకుండా బిల్లు తేవడం మంచిదికాదని, లోపభూయిష్టంగా రూపొందించిన విధానాలను మార్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నేత జహీర్‌అక్తర్, నాయకులు కట్టారవికిషన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పించాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు విద్యార్థులకు కొత్త విషయాలను తెలియ జేయాలని డీఈఓ సోమిరెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాల మీటింగ్‌హాల్‌లో భౌతిక, సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులకు సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్యప్రణాళిక ఆధారంగా బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు హేమచంద్రుడు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజుక్త, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 5: పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో గల బాలికల ఉన్నత పాఠశాలను డీఈఓ సోమిరెడ్డి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనను ఆయన అడిగి తెలుసుకున్నారు. పదిలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.



బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో గల బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ సోమిరెడ్డి